
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
గురువారం ▪ 31-8-2017



20

మహాగణపతిం భజే

● కొలువుదీరిన గణనాథులు

దృశ్యమాలిక... మధ్య పేజీల్లో

మంథనిలోని తమ్మచెరువు కట్ట సమీపంలో ప్రతిష్ఠించిన ఏకో సిద్ధి-గణపతి



టీఆర్ఎస్ సభలా ప్రజాభిప్రాయ సేకరణ


● 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి 20

● రైతులపై కేసులు ఎత్తివేయాలి ● మాజీ మంత్రి శ్రీధర్‌బాబు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి 20

సత్ఫలితాలు..



స్యాండ్ ట్యాక్సీ పాలసీ విధానం జిల్లాలో సత్ఫలితాలు ఇస్తోంది. దీంతో ఇసుక అక్రమ రవాణాకు 80 శాతం వరకు బ్రేకులుపడ్డాయి. ఈ పాలసీతో ట్రాక్టర్ యజమానులకు, కూలీలకు, నిరుద్యోగులకు ఉపాధి లభిస్తోంది. పన్నుల రూపేణా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతోంది. ఈ ఏడాది మార్చి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన ఈ పాలసీతో ఇప్పటి వరకు రూ. 9.47 కోట్ల ఆదాయం సమకూరింది. ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుంటే రెండు, మూడు రోజుల్లో సరఫరా చేస్తారు. ఇసుక ధరలు అందుబాటులో ఉండడంతో చాలా మంది ఈ పద్ధతిలో తమ అవసరాలు తీర్చుకుంటున్నారు.

◆ ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి 3

కంప్యూటర్‌లో ట్రాక్టర్ల కదలికలను పరిశీలిస్తున్న సిబ్బంది

- స్యాండ్ టాక్సీ పాలసీతో ప్రభుత్వానికి రూ. 9.47 కోట్ల ఆదాయం
- పన్నుల రూపేణా రూ. 80 లక్షలు
- 80 శాతానికి పైగా తగ్గిన ఇసుక అక్రమ రవాణా
- జిల్లాలో ఇసుక ట్రాక్టర్లతో తగ్గిన రోడ్డు ప్రమాదాలు



పెద్దపల్లిలో స్యాండ్ ట్యాక్సీ పాలసీ ద్వారా ఇంటి వద్ద పోస్తున్న ఇసుక

జాతీయ సంఘాలకు


జీవన్మరణం...

● ఈసారి 'గుర్తింపు'లోకి రాకుంటే మనుగడకే ముప్పు

● పొత్తులపై కుదరని సయోధ్య

● అధికార భాగస్వామ్యానికి అడ్డుపడుతున్న ఒక ఓటు విధానం

సింగరేణిలో గుర్తింపు ఎన్నికలు కార్మిక సంఘాల చరిత్రను, ఉనికిని ప్రభావితం చేయనున్నాయి. కార్మికుల్లో పట్టు కలిగి బలమైన, పెద్ద సంఘాలుగా కొనసాగుతూ వచ్చిన జాతీయ కార్మిక సంఘాలకు ఈ ఎన్నికలే జీవన్మరణం కానున్నాయి. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్ఎంఎస్ మాత్రమే సింగరేణిలో కార్మికుల ఆదరణ కలిగి గడిచిన ఐదు ఎన్నికల్లో ప్రాతినిధ్య, గుర్తింపు కార్మిక సంఘాలుగా నిలబడగలుగుతున్నాయి. ఈసారి ఎన్నికలలో పొత్తులు లేకుండా ఖచ్చితంగా గుర్తింపులోకి రాగలమన్న ధీమా ఏ సంఘంలోనూ లేదు. 9



సింగరేణికి గులాబీ దండు ◆ గోదావరిఖని

నిత్యం స్కూల్ బస్సుల తనిఖీలు

● వై. కొండల్‌రావు,
జిల్లా రవాణాశాఖ అధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా



ఇంటర్వ్యూ

సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని స్కూల్ బస్సులను నిత్యం తనిఖీలు చేస్తూ ఫిట్‌నెస్ బస్సులపై కేసుల నమోదు చేస్తున్నాం. ఇతర అవసరాలకు స్కూల్ బస్సులను వినియోగిస్తే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నాం. జిల్లావ్యాప్తంగా 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 30 ఫిట్‌నెస్ లేని వాటిగా గుర్తించాం. అలాగే మరో 26 బస్సులు పనికి రాకుండా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా ఆరు నెలలకొకసారి పాఠశాల యజమానులతోపాటు డ్రైవర్లకు శిక్షణ అందిస్తున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి వై కొండల్‌రావు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో స్కూల్ బస్సులు ఎన్ని నడుస్తున్నాయి..?

అధికారి: జిల్లా పరిధిలో 169 స్కూల్ బస్సులు ఉండగా అందులో 26 బస్సులు పనికి రాకుండా ఉండగా 30బస్సులకు ఫిట్‌నెస్ లేకపోవడంతో యజమానులకు నోటీసులు అందించి ఆర్‌సీలను తొలగించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తున్నారా.. ?

అధికారి : జిల్లావ్యాప్తంగా రోడ్డు రవాణాశాఖ అధికారుల బృందం పర్యటిస్తూ ప్రతివారం స్కూల్ బస్సులను తనిఖీలు చేస్తూ డ్రైవర్లకు సూచనలు, సలహాలు అందిస్తున్నాం. ఆర్‌సీ నిబంధనల ప్రకారం బస్సులో పిల్లలను ఎక్కించుకొని తీసుకపోవడంతో పాటు నిబంధనలను పాటించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఎన్ని బస్సులను సీజ్ చేశారు.?

అధికారి : జిల్లాలో కండీషన్ లేని మూడు బస్సులను సీజ్ చేయడంతోపాటు బడిపిల్లల కోసం వినియోగంచే బస్సుల్లో ఇతర అవ సరాల కోసం వినియోగిస్తున్న మరో మూడు బస్సులను పట్టుకొని కేసులు నమోదు చేశాం. దీంతోపాటు రూ.లక్ష 50వేల వరకు జరిమానా విధించాం. 20 బస్సులపై ఓవర్‌లోడ్‌తో పాటు చిన్న కేసులను నమోదు చేసి జరిమానా విధించాం.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల్లో ఉండాల్సిన నిబంధనలు ఏమిటి.?

అధికారి : స్కూల్ బస్సులల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పరికరాలు అందుబాటులో ఉండాలి. ఫస్ట్‌ఎయిడ్ బాక్స్, అగ్నిమాపక యంత్రం, రైలింగ్, ఎమర్జెన్సీ ద్వారం, బస్సు చుట్టూ పిల్లల చిత్రాలు అన్ని రకాల ఇండికేటర్లు, లైట్లు, హ్యాండ్‌బ్రేక్‌లతో పాటు విదార్థులు కూర్చునేందుకు సీట్లు ఉండాలి.

ఆంధ్రజ్యోతి : స్కూల్ బస్సుల నిర్వహణపై శిక్షణ అందిస్తున్నారా.?

అధికారి : ప్రైవేట్ పాఠశాలల యజమానులు, డ్రైవర్లకు ప్రతి ఆరునెలలకొకసారి శిక్షణ అందించడంతో పాటు బస్సులల్లో ఉండే సౌకర్యాలతో పాటు నడిపే విధానాలపై శిక్షణ ఇస్తున్నాం. ఐదు సంవత్సరాలు అనుభవం ఉన్న డ్రైవర్లనే పెట్టుకునే విధంగా చూస్తున్నాం.

ఉద్యోగ పర్వం

ఆరోగ్య భద్రత



● ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వ అండ
● వెల్‌నెస్ సెంటర్లు మరిన్ని పెంచితే ప్రయోజనం
● హర్షం వ్యక్తం చేస్తున్న ఉద్యోగ సంఘాలు
● రీయింబర్స్ కంటే ఉత్తమమైనది..

ఇల్లంతకుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంప్లాయిమెంట్ హెల్త్‌స్కీమ్ (ఈహెచ్ఎస్) పథకం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు పెన్షనర్లు, వారి కుటుంబసభ్యులకు ఆరోగ్య భద్రత కల్పించారు. ఈ హెల్త్‌కార్డులు ఉన్నవారికి కార్పొరేట్ ఆసుపత్రిలో నగదురహితంగా వైద్యం అందిస్తారు. ఈ విధానంపై అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం 2013లో మార్గదర్శకాలు జారీచేసింది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ దీనిని మరింత పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉద్యోగ, ఉపా. ద్యాయ, పెన్షనర్ల వేతనం నుంచి ఎలాంటి రుసుము చెల్లించకుండానే పూర్తినగదు రహిత చికిత్స చేసే విధంగా 26-03-2015న జీవో 24ను తీసువచ్చారు. ఈ విధానంలో మొదట ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో పరీక్షలు నిర్వహించుకోవాలి. అనంతరం వైద్యపరీక్షలు నిర్వహించుకోవాలి. ఈ పథకాన్ని అమలు చేసే బాధ్యతలను ఆరోగ్యశ్రీ హెల్త్‌ట్రస్ట్‌కు ప్రభుత్వం అప్పగించింది. ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారితో పాటు కుటుంబసభ్యులకు ఈ పథకం వర్తించేలా ఉత్వర్వులు జారీ చేశారు. కుటుంబంలో భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులు అయితే ఒక్కరు మాత్రమే సభ్యులుగా చేరాలి. కుటంబంలోని సభ్యులందరి పేరుమీదుగా కార్డులను జారీ చేస్తారు.



● అన్ని వ్యాధులకు చికిత్స

హెల్త్‌కార్డు పొందిన వారికి ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ కింద అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తారు. కార్పొరేట్, ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉచి తంగా వైద్యంతోపాటు పరీక్షలు, మందులు ఇస్తారు. ఇందుకు సంబంధించి ఎలాంటి ఆదాయ పరిమితులు లేవు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం తీసుకవచ్చిన నూతన ఆరోగ్య భద్రత పథకంపై ఉద్యోగ, ఉపాధ్యాయవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.





వెల్‌నెస్ కేంద్రాల సంఖ్యను పెంచాలి

● కందుకూరి దయానంద్,
ఎస్టీయూ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈహెచ్ఎస్ బాగుంది. గతంలో ఉన్న మెడికల్ రీయింబర్స్‌లో కొంత అవినీతికి ఆస్కారంతోపాటు కాలయాపన జరిగేది. నూతన విధానంలో ఇలాంటి అవకాశాలు లేవు. కొత్తగా ఏర్పడిన జిల్లాలలోను వెల్‌నెస్ కేంద్రాలు ఏర్పాటుచేసినట్లయితే సత్వరమే వైద్యం అందే అవకాశం ఉంది. అన్ని సంఘాల పోరాటాల వల్లనే ఈ స్కీం వచ్చింది..

అన్ని ఆసుపత్రులకు వర్తింపజేయాలి

● పొత్తూరి దేవదాస్, బీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు



ప్రభుత్వం నిర్ణయించిన ఆసుపత్రులకు కాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రులకు వర్తింపజేయాలి. పథకంలో ఉన్న లోటుపాట్లను సరిచేసినట్లయితే ఉద్యోగులకు బాగా ఉపయోగపడుతుంది. కార్పొరేట్ ఆసుపత్రులు కొన్ని సహకరించడం లేదు. తమ ఆసుపత్రిలో ఈ వైద్యం చేయలేమని పేర్కొంటున్నాయి. అలా కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

కోరుట్ల సాయి ఆలయ సమాచారం



నిత్య పూజలు:

ప్రతిరోజు ఉదయం గం.5.30 నిమిషాలకు కాగడ హారతి, 6.30కు సాయినాథునికి అభిషేకం, 7.45 నిమిషాలకు ఉదయం హారతి, ఉదయం 8 గంటల నుంచి భక్తులకు దర్శనం, 11.30 నిమిషాలకు మహానివేదన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, సాయంత్రం 6 గంటలకు సంధ్యాహారతి, 6.30 నిమిషాలకు దర్శనం, రాత్రి 8 గంటలకు శేజహారతి

సంవత్సరంలో నిర్వహించే ప్రత్యేక మహోత్సవాలు..

- చైత్ర శుద్ధ నవమి శ్రీరామ నవమి వేడుకలు
- వైశాఖ బహుళ అష్టమి రోజు ఆలయ వార్షికోత్సవం
- ఆషాఢ పౌర్ణమి(గురుపౌర్ణమి)రోజు వ్యాస పౌర్ణమి వేడుకలు
- ఆశ్వీజ శుద్ధ ఏకాదశి(దసరా మరుసటి రోజు) బాబా పుణ్యతిథి
- మార్గశిర పౌర్ణమి రోజు దత్త జయంతి
- మాగ పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఆలయంలో ఆర్జిత సేవలు, టికెట్ల వివరాలు

పల్లకి సేవ - రూ.100, అర్చన - రూ.20
అభిషేకం - 100, శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం - రూ.500
సాయిబాబా స్వామి వ్రతము - రూ.500
టెంకాయల ముడుపు, విడుపు -రూ. 200
పెద్ద వాహన పూజ - రూ.150
ద్విచక్ర వాహన పూజ - రూ. 50
ప్రత్యేక దర్శనము - రూ.30

- కోరుట్ల

సెప్టెంబర్ 1న సామూహిక సెలువు దినంగా పాటించాలి

● తెలంగాణ సీపీఎస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్

జగిత్యాల అర్బన్ : సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవు దినంగా పాటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు తెలంగాణ సీపీఎస్ అసోషియేష్ జిల్లా అధ్యక్షులు గంగాధరి మహేష్ పిలుపునిచ్చారు. ఉద్యోగులు వారి వారి డీడీఓలకు, ఉపాధ్యాయులు హెచ్ఎంలకు, హెచ్ఎంలు ఎంఈఓలకు సెలవుపత్రాలను సమర్పించాలి. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి భద్రత లేకుండాపోయింది. సర్వీసులో ఉండి మరణించిన సీపీఎస్ ఉద్యోగి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక భరోసా లేకుండా ఉంది. సీపీఎస్ విధానం వల్ల వచ్చే పెన్షన్ అసరా పెన్షన్ కంటే తక్కువగా ఉంది. పనికిరాని ఈ సీపీఎస్‌ను రద్దు చేయాలని రాష్ట్రంలోని 1,20,571 మంది సీపీఎస్ ఉద్యోగులు కోరుతున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా కేంద్రాల్లో జరిగే ఈ ధర్మదీక్షను విజయవంతం చేయాలి.



ఉద్యోగి వాయిస్

ఉత్సవాలు ఆహ్లాదకరంగా ఉండాలి

డీసీపీ విజేందర్‌రెడ్డి

పెద్దపల్లి టౌన్ : గణపతి నవరాత్రోత్సవాలు ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించుకోవాలని డీసీపీ విజయేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని హన్మాన్‌నగర్ షటిల్ కోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో బుధవారం డీసీపీ విజేందర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. పూజారి గోత్రనామాలతో అర్చనలుచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కండువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాల్లో ఎలాంటి అపశృతి దొర్లకుండా చూసుకోవాలన్నారు. మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనరాదన్నారు. నిమజ్జన సమయంలో పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. ఉత్సవాలు కన్నుల విందుగా నిర్వహించేందుకు అందరూ కృషిచేయాలన్నారు. పోలీస్‌శాఖ సూచనల మేరకు నడుచుకోవాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో విద్యుత్ వాడకంపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీజేలు వినియోగించి కేసుల పాలు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సందనవేన సునీతారాజేందర్, తాడూరి శ్రీమాన్, గొల్లపెల్లి రమేష్, జన్నె వెంకన్న, సతీష్, లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, రవీందర్, పాపిరెడ్డి, ప్రసాద్, నర్సింహాచారి, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న డీసీపీ విజేందర్‌రెడ్డి

సత్ఫలితాలు...

స్యాండ్ టాక్సీ పాలసీతో ప్రభుత్వానికి రూ. 9.47 కోట్ల ఆదాయం

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలో వినూత్నంగా అమలుచేస్తున్న స్యాండ్ ట్యాక్సీ పాలసీ విధానం సత్ఫలితాలను ఇస్తోంది. దీంతో ఇసుక అక్రమ రవాణాకు 80 శాతం వరకు బ్రేకులుపడ్డాయి. ఈ పాలసీతో ట్రాక్టర్ యజమానులకు, కూలీలకు పలువురు నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతోంది. పన్నుల రూపేణా ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతోంది. ఈ ఏడాది మార్చి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన ఈ పాలసీతో ఇప్పటి వరకు రూ. 9.47 కోట్ల ఆదాయం సమకూరింది. ఇం దులో రూ. 80 లక్షలు ట్రాక్టర్ల యజమానులు కూలీలకు చెల్లిస్తున్నారు. సీనరేజీ కింద ప్రభుత్వానికి 67.17,633 లక్షల రూపాయలు, జిల్లా మినరల్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్‌కు రూ.20.66 లక్షలు, స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్‌కు రూ. 1.37 లక్షల రూపాయలు, వాణిజ్య పన్నుల శాఖకు లక్షా 37 వేల 436 రూపాయలు, క్వారీలు, కంట్రోల్ రూంలో ఔట్ సోర్సింగ్‌పై పనిచేస్తున్న సిబ్బందికి వేతనాల కింద 22 లక్షలకు పైగా చెల్లించారు.

ఆన్‌లైన్‌లో బుకింగ్

ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకుంటే రెండు, మూడు రోజుల్లో ఇంటికి ముంగిటకు సరఫరా చేస్తారు. జిల్లాలో గుర్తించిన ఇసుక క్వారీల నుంచి ఎక్కడి నుంచైనా ఇసుకను తెచ్చుకోవచ్చు. కావాల్సిన వారు ఆన్‌లైన్ మన వివరాలతో ఇసుక పరిమాణం. ఏ రీచ్ నుంచి ఇసుక కావాలి తదితర వివరాలను నమోదు చేసుకోవాలి. నిర్ధేశించిన ధర ప్రకారం డబ్బు చెల్లిస్తే చాలు ఇంటి వద్దకు ఇసుక వచ్చి చేరుతుంది. లీగల్‌గా ఇసుక సరఫరా చేయడంతో ట్రాక్టర్ల యజమానులు ట్రాక్టర్లను రోడ్లపై నిదానంగా నడుపుతుండడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి.

తగ్గిన ప్రమాదాలు...వివాదాలు...

అక్రమంగా ఇసుకను రవాణా చేసే క్రమంలో ట్రాక్టర్లను వేగంగా నడపడంతో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇసుక పాలసీ వల్ల ప్రమాదాలు తగ్గాయి. ఈ పాలసీ విజయవంతంగా నడుస్తుండడంతో ఇసుక వివాదాలు, ప్రమాదాలు తగ్గాయి. జిల్లా పరిధిలో గోదావరి, మా నేరు పరివాహక ప్రాంతాలు ఉండడంతో ఇసుక నిక్షేపాలున్నాయి. టీఎస్ ఎండీసీ ఆధ్వర్యంలో మంథని మండలం మల్లారం వద్ద ఇసుక క్వారీని నిర్వహిస్తున్నారు. ఇక్కడ కలెక్టర్‌గా పనిచేసి ఆకస్మికంగా బదిలీ అయిన డాక్టర్ వీఆఎస్ ఆళగు వర్షిణి 'స్యాండ్ ట్యాక్సీ' పాలసీని వినూత్నంగా తీసుకు వచ్చారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఈ పాలసీని తీసుకువచ్చి అమలు చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి నుంచి ఈ పాలసీని తీసుకు వచ్చి అమలు చేస్తున్నారు. జిల్లాలో మానేరు తీర ప్రాంతంలో సుల్తానాబాద్ మండలం గట్టెపల్లి, కదంబాపూర్, ఓదెల మండలం కనగర్తి, కాల్వశ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్, ముత్తారం, మం థని మండలం చిన్న ఓదాల, పోతారం, గోదావరి తీర ప్రాంతంలో గోలివాడ ఇసుక రీచ్‌లను గుర్తించారు. ఈ పాలసీని అమలుచేసేందుకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 30 మంది ఉద్యోగులను గుర్తించారు. ఒక్కో రీచ్‌లో ముగ్గురు ఉద్యోగులను నియమించారు. రీచ్‌లు, ట్రాక్టర్ల కదలికలను పరిశీలించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమును ఏర్పాటుచేశారు.



గట్టెపల్లి క్వారీలో ఇసుక లోడింగ్

ఈ కంట్రోల్ రూం ద్వారా ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో తమకు ఎంత ఇసుక కావాలి, ఏ క్వారీ నుంచి ఎక్కడి సరఫరా చేయాలి వంటి వివరాలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని నిర్ణీత సీనరేజీ ట్యాక్సీ, నిర్వహణ, ట్రాక్టర్ రవాణా ఖర్చు చెల్లిస్తే రెండు, మూడు రోజుల్లో ఇంటి వద్దకు ఇసుక తీసుకుని వచ్చి పోస్తారు. ఈ పాలసీలో 478 ట్రాక్టర్ల యజమానులు 25 వేల రూపాయల డిపాజిట్ చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ ట్రాక్టర్లన్నింటికీ ట్రాలీ డబ్బాకు నిర్ధేశించిన రంగులు, డిజైన్లు వేయించి స్యాండ్ ట్యాక్సీ పాలసీ అని రాయించారు. వీటికి జీపీఎస్ పరికరాలను సైతం అమర్చారు. ఎక్కడైనా పోలీసులకు అనుమానం వచ్చి ఈ ట్రాక్టర్లను పట్టుకుని సంబంధిత కంట్రోల్ రూముకు ఫోన్ చేస్తే ఈ ట్రాక్టర్‌లో లీగల్‌గా ఇసుక సరఫరా చేస్తున్నారా, అక్రమంగా రవాణా చేస్తున్నారా తెలిసి పోతుంది. అక్రమంగా రవాణా చేసినట్లు తేలితే వాటిపై కేసులు నమోదు చేస్తారు. జిల్లాలో తీసుక వచ్చిన ఈ పాలసీ ద్వారా ధరలు అందుబాటులో ఉండడంతో చాలా మంది ఆన్‌లైన్ ద్వారా ఇసుక బుక్ చేసుకుని తమ అవసరాలు తీర్చుకుంటున్నారు.

మంథని ప్రజల త్యాగం వృథా కాదు...,

ఎంపీ బాల్క సుమన్

రామగిరి : మంథని ప్రాంత ప్రజల త్యాగం ఊరికే పోదని ఎంపీ బాల్క సుమన్ అన్నారు. బుధవారం రామగిరి మండలం సెంటనరీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన మంథని డివిజన్ స్థాయి రైతు సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి తాగునీటిని కల్పించిన ఘనత మంథని ప్రజలకు ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోని కోటికి పైగా మంది మంథని ప్రాంతం నీటినే తాగుతారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులకు రెవెన్యూపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 5 వరకు గ్రామకమిటీలు, 6 నుంచి 9 వరకు మండల కమిటీలు, 10 నుంచి 15 శిక్షణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్యే పుట్టమధులను డివిజన్ టీఆర్‌ఎస్ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. ఈ కార్యక్రమంలో రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, మహిళా ఆర్గనైజర్ మూల విజయారెడ్డి, రామగుండం మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, మంథని సర్పంచ్ పుట్ట శైలజ, టీజీబీకే ప్రధానకార్యదర్శి కెంగర్ల మల్లయ్య, వివిధ మండలాలకు చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ఎంపీ బాల్క సుమన్

'మా టీచర్లను రప్పించాలి'

పెద్దపల్లి రూరల్ : తమ పాఠశాల టీచర్లను రప్పించాలని మండలంలోని బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ హైదరాబాద్ విద్యా సంచాలకులు కిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని ఇక్కడ బోధిస్తున్న 8 మంది టీచర్లు ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపించి పాఠశాల మూసివేశారని వివరించారు. విద్యార్థులు, విద్యాకమిటీ, గ్రామస్థులు పెద్దఎత్తున నిరసనలు తెలిపి పాఠశాలను తిరిగి తెరిపించాలన్నారు. అయితే ఇద్దరు ఉపాధ్యాయులను మాత్రమే పాఠశాలకు కేటాయించారని తెలిపారు. గతంలో పనిచేసిన ఎనిమిది మందిని తిరిగి రప్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో విద్యాకమిటీ చైర్మన్ సోగాల రమేష్, రాజేశ్‌తోపాటు పలువురు ఉన్నారు.

డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎంపీపీ

పాలకుర్తి: పాలకుర్తి గ్రామంలో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ఎంపీపీ ఆడెపు రాజేశం బుధవారం పరిశీలించారు. రూ.2లక్షలతో 132మీటర్ల దూరం నిర్మిస్తున్న డ్రైనేజీ పనుల్లో నాణ్యత లేదని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. నాణ్యత లేకుండా పనులు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు చేసిన ఫిర్యాదు మేరకు పరిశీలన జరిపినట్టు తెలిపారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేశాడు. నాణ్యత లేకుండా నిర్మిస్తున్న పనులను అధికారులు పర్యవేక్షించాలని తెలిపాడు.

'హక్కులను పోగొట్టిన సంఘం ఏఐటీయూ'



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని: సింగరేణి సంస్థ కార్మికుల అనేక హక్కులను పోగొట్టిన చరిత్ర కలిగిన సంఘం ఏఐటీయూసీ అని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ విమర్శించారు. బుధవారం ఆర్‌జీ-1 జీడీకే వన్ ఇంక్లైన్‌పై జరిగినగేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణిలో గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరుతో 22వేల మందిని ఇంటికి పంపించిన ఘన చరిత్ర, పాఠశాలలు, ఆసుపత్రులు మూసివేత, అండర్ గ్రౌండ్ గనుల మూసివేత, ప్రైవేటీకరణ చేయించి తదితర ఎన్నో సంస్కరణలు ఏఐటీయూసీ హయాంలో జరిగాయన్నారు. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ వల్లనే హక్కులు పోయాయన్నారు. ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో హెచ్ఎంఎస్‌ను ఆదరించాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరి సత్తయ్య, షబ్బీర్ అహ్మద్, బాలయ్య, సత్యనారాయణ, బాలయ్య, ఆనంద్, మోహన్, శంకర్, సాగర్, గౌహర్ బేగ్, రామస్వామి, జూపాక రాజయ్య పాల్గొన్నారు.

ఎస్‌అండ్‌పీసీ సమస్యల పరిష్కారంలో టీబీజీకేఎస్ ముందంజ

- టీబీజీకేఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు పోచయ్య

గోదావరిఖని: సింగరేణిలో పనిచేస్తున్న ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో టీబీజీకేఎస్ ముందంజలో ఉందని ఆ యూనియన్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షుడు ఆరెల్లి పోచయ్య తెలిపారు. బుధవారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని యూనియన్ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచయ్య మాట్లాడుతూ గుర్తింపు ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. సాధించిన హక్కులు, సాధించబోయే హక్కులను కార్మికులకు వివరిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్‌జీ-1 ఏరియాలో పని చేస్తున్న ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది అనేక సమస్యలు పరిష్కరించామని ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో నాయకులు దండె రవి, సదయ్య, సంపత్‌కుమార్, సదానందం, వేణుగోపాల్, శ్రీనివాస్, రఘు, తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కళ్యాణ్‌నగర్: సింగరేణి ఆర్‌జీ-1 ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుంచి 31వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛ పక్వాడా పక్షోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్, ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో జీఎం విజయపాల్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, డీజీఎం(పర్సనల్) హనుమంతరావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి అంబటి శ్రీనివాస్, సీనియర్ పీఓ గంగాధర్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నిష్పక్షపాతంగా విచారణ జరపాలి'

గోదావరిఖని : సింగరేణి ఆర్‌జీ-2 జీఎంపై దాడి ఘటనపై నిష్పక్షపాతంగావిచారణ జరపాలని హెచ్ఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. దాడి జరిగిన ఘటనలో ఎలాంటి ఫిర్యాదు లేకుండా తమ యూనియన్‌కు చెందినఇద్దరు నాయకులపై చార్జిషీట్, సస్పెన్షన్ వేటు వేయడం సరైన విధానం కాదన్నారు. విచారణకు ఒక అధికారిని నియమించి పూర్తికాకుండానే అధికారి స్థానంలో సీఎంఓ ఏఐ నాయకుడిని నియమించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ విషయంలో జరుగుతున్న విచారణపై తమకు విశ్వాసం లేదని సత్తయ్య పేర్కొన్నారు. విచారణ పూర్తయ్యే వరకు వేటు వేసిన ఇద్దరు నాయకులను విధులకు అనుమతించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నాయకులు గౌహర్‌బేగ్, రాజయ్య, రాజమౌళి, అబూబాకర్, నర్సింహా, నర్సయ్య, కొమురయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణకు కృషి చేయాలి

- పర్యావరణ పరిరక్షణకు ఎన్టీపీసీ అధిక ప్రాధాన్యం
- ఈడీ దిలీప్‌కుమార్ దూబే వెల్లడి



ఎన్టీపీసీలో మొక్కను నాటుతున్న ఈడీ దూబే



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఈడీ

జ్యోతినగర్ : మొక్కల పెంపకమే పర్యావరణానికి శ్రీరామ రక్షని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని రామగుండం ఎన్టీపీసీ ఈడీ దిలీప్‌కుమార్ దూబే పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఎన్టీపీసీ ఆధ్వర్యంలో బుధవారం పర్మనెంట్ టౌన్‌షిప్‌లో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో పీటీఎస్‌లోని హనుమాన్‌ఆలయం పరిసరాలలో ఈడీ దూబే, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం, అధికారుల సంఘం నాయకులు మొక్కలు నాటారు. ఈడీ దూబే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు యాజమాన్యం అధిక ప్రాధాన్యతనిస్తున్నదన్నారు. ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలలో దాదాపు 15 లక్షల మొక్కలు నాటి వాటి పోషిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు వల్ల కాలుష్యం ఏర్పకుండా ఆధునిక విధానాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదలయ్యే బూడిదలో 100 శాతం వివిధ అవసారాలకు వినియోగిస్తున్నామని తెలిపారు. ప్రతిపౌరుడు కనీసం ఒక మొక్కనునాటి దాని సంరక్షణకు కృషి చేయాలని ఈడీ కోరారు. కార్యక్రమంలో ఏజీఎం ఎం.ఎస్.రమేష్, హెచ్‌ఆర్ అధికారులు బాలసుందరం, దేవదాసు, ఉద్యానవనశాఖ అధికారి శ్రీరామారావు, గుర్తింపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్‌కుమార్, ఉపేందర్, నాయకులు వెంకటేశ్వర్‌రావు, సారయ్య, రామభద్రరాజు, కె.గోపాల్, రాజయ్యగౌడ్, తోట చిన్నయ్య, ఎం.ఎస్.గౌడ్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం

ఎన్టీపీసీ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎన్టీపీసీ డికె.దూబే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ ఆసుపత్రి సీఎంవో డాక్టర్ సస్మితా డ్యాష్, పలువురు వైద్యులు, యూనియన్ల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

అవినీతి సంఘాలకు బుది చెప్పాలి

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో ఇప్పటిదాక గెలిచిన సంఘాలు యాజమాన్యానికి, ప్రభుత్వాలకు అనుకూలంగా వ్యవహరిస్తూ అవినీతి సంఘాలుగా మారాయని, అటువంటి సంఘాలకు ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని సీఐటీయూ ఆర్జీ-2 కార్యదర్శి ఉల్లి మొగిలి పిలుపునిచ్చారు. బుధవారం ఓసీపీ-3 సీహెచ్‌పీలో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఏకపక్షం గా ఎన్నికలు నిర్వహించడం కార్మిక వర్గానికి నష్టదాయకమని, కోడ్‌ఆఫ్ డిసిప్లేన్ మార్చాలని 15సంఘాలు డిమాండ్ చేసినా పట్టించుకోలేదని మొగిలి తెలిపారు. గెలిచిన సంఘం పోరాడదు, ఓడిన సంఘం మాట్లాడదని, కార్మికశక్తిని నిర్వీర్యం చేసే ప్రక్రియ సింగరేణిలో కొనసాగుతున్నట్టు తెలిపారు. వీఆర్ఎస్‌పై ఎటూ తేల్చకుండా ఎన్నికలు నిర్వహించడంతో వీఆర్ఎస్ అంశం కనుమరుగైందన్నారు. ఎన్నికలు జరగనున్న అక్టోబర్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎస్ ప్రకటన చేసి ఏడాది పూర్తవుతుందన్నారు. ఓటువేసిన గెలిపించిన సంఘం మళ్ళీ మోసం చేయడానికి వస్తున్నదని, కార్మికులు అటువంటి సంఘానికి తగిన బుద్ధి చెప్పాలని మొగిలి సూచించారు. గురువారం జరగనున్న వేతన ఒప్పంద చర్చల్లో 7రోజుల పనిదినాల ప్రతిపాదనను ఉపసంహరించుకోకుంటే సీఐటీయూ చేయనున్న ఉద్యమానికి కార్మికులు కలసిరావాలని కోరారు. ఈగేట్ మీటింగ్‌లో ఎస్ వెంకన్న, రాజేషం, రాజన్న, సురేష్, ఓదేలు, రాజేష్, రాయమల్లు, రమేష్‌లు పాల్గొన్నారు.

కన్నాలలో గ్రామస్థులకు మొక్కల పంపిణీ

- డ్రైనేజీ పనులకు సర్పంచ్ భూమిపూజ

పాలకుర్తి: పాలకుర్తి మండలం కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో బుధవారం సర్పంచ్ సూర సునీత సమ్మయ్య మామిడి మొక్కలను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో మొక్కలను అందజేశారు. అలాగే శాలపల్లి గ్రామంలో 100మీటర్ల డ్రైనేజీ పనులకు సర్పంచ్ భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌పుప్పాల దయానంద్, నాయకులు కృష్ణ, కాల్వ తిరుపతి, కొమురయ్య, పోచం, ఐలయ్య పాల్గొన్నారు.

హామీలతో పాటు విలువైన హక్కులను సాధించాం



మాట్లాడుతున్న ఐలి శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ: ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చడంతో పాటు విలువైన హక్కులను సాధించిపెట్టిన ఘనత టీబీజీకేఎస్‌దని యూనియన్ ఆర్జీ-2 ఉపాధ్యక్షుడు ఐలిశ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం కృషిభవన్‌లో జరిగిన టీబీజీకేఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 45కుపైగా హక్కులతో పాటు నియామకాల్లో 80శాతం స్థానిక యువతకు, మిగతా 20శాతం ఇతర తెలంగాణ జిల్లాల వారికి అవకాశం కల్పించేలా చారిత్రాత్మక ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. యూనిఫాం, క్రీడాకారులకు ఓడీ, మ్యాచింగ్ గ్రాంట్, కార్మికుల ఆడబిడ్డలకు రెండో డెలివరీ, సూపర్‌స్పెషాలిటీ వైద్య క్యాంప్‌లు వంటి హక్కులు, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా టీబీజీకేఎస్ కృషి ఫలితంగా సాధ్యమైనట్టు ఐలిశ్రీనివాస్ తెలిపారు. మిగిలిన ఒక్క వీఆర్ఎస్ అమలు చేస్తే తమకు పుట్టగతులు ఉండవని, ప్రత్యర్థి సంఘాలు కుట్రపూరితంగా వీఆర్ఎస్‌ను అడ్డుకున్నట్టు ఐలిశ్రీనివాస్ పేర్కొన్నారు. ఈసమావేశంలో సత్యనారాయణరెడ్డి, నాగేశ్వర్, రావుల సత్యనారాయణ, ప్రభాకర్, బేతి చంద్రయ్య, సిరంగి శ్రీనివాస్‌లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

'టీయూబీఈఎస్‌ను ఆదరించండి'

యైటింక్లయిన్‌కాలనీ: గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ యూనియన్ బహుజన ఎంప్లాయీస్ ఆఫ్ సింగరేణికి ఆదరించాలని యూనియన్ అధ్యక్షుడు కామని రాజేశం కోరారు. బుధవారం ఓసీపీ-1లో జరిగిన గేట్‌మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మెరుగైన వేజ్ బోర్టు సాధించడంలో జాతీయ సంఘాలు పూర్తిగా విఫలమైనట్టు తెలిపారు. ప్రస్తుతం కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై ఆలోచించి ఓటవేయాలని కోరారు. ఈగేట్‌మీటింగ్‌లో ఆదిశ్రీనివాస్, శ్రీనివాసచారి, రాజన్నలు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని సీఎంకు పోస్టుకార్డులు

కోల్‌సిటీటౌన్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వెంటనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి బుధవారం గోదావరిఖనిలో పోస్టుకార్డులను పంపించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ మూడేళ్ల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రామగుండం నియోజకవర్గంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. కానీ ఇంతవరకు ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి కార్యాచరణ గానీ, కార్యక్రమాలు, హామీ చేపట్టక పోవడం బాధకరమన్నారు. ఈ ప్రాంతాన్ని హెల్త్‌సిటీగా ఏర్పాటు చేయడం వల్ల సింగరేణి, ఎఫ్‌సీఐ, ఎన్‌టీపీసీ, కేశోరాం కార్మికులకు, ప్రజలకు సరైన సమయంలో వైద్యం అందుతుందన్నారు. ఈ విషయంలో స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, మేయర్‌లు కృషి చేయాలన్నారు. సంస్థ కార్పొరేషన్ అధ్యక్షుడు కాంపెల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు దావరనేని రవీందర్‌రావు, పంజా అశోక్, ప్రవీణ్, మహేందర్, రమేష్, రాకేష్, మహేష్ పాల్గొన్నారు

సినిమా గ్రేడ్

రాజేష్	:	అర్జున్‌రెడ్డి
ఊర్వశి	:	జయజానకినాయక
శ్రీనివాస	:	నేనే రాజు నేనే మంత్రి
న్యూఅశోక	:	ఫిదా

అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

మంథని: అరవై సంవత్సరాలు దాటిన అంగన్‌వాడీలందరికి ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అంగన్‌వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి జ్యోతి డిమాండ్ చేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 60 సంవత్సరాలు దాటిన అంగన్‌వాడీ టీచర్‌కు రూ. 60 వేలు, ఆయాకు రూ. 30 వేలు చెల్లించడానికి ప్రభుత్వం ప్రకటించిన వన్‌టైం సెటిల్‌మెంట్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. టీచర్‌కు రూ. 2 లక్షలు, ఆయాకు రూ. లక్షను రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలన్నారు. బూడిద గణేష్, ఎన్.కవిత, ఎం.కిషన్ పాల్గొన్నారు.

ముస్లిం మత పెద్దలకు చెక్కుల పంపిణీ



చెక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని : మండలంలోని పలు మజీదులు, ఈద్గాలకు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల చెక్కులను ఎమ్మెల్యే పుట్ట మధు బుధవారం ముస్లిం మత పెద్దలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుత పుట్టపాక, లక్కేపూర్, కూచిరాజ్‌పల్లి, మంథనిలోని రెండు మజీదులు, ఈద్గాలకు రూ.10, 638 చొప్పున ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏగోళపు కమలశంకర్‌గౌడ్, సర్పంచులు పుట్ట శైలజ, కొత్త శ్రీనివాస్, తహసీల్దార్ సుధాకర్, వీఆర్వో సమ్మయ్య, నాయకులు తగరం శంకర్, కొండ శంకర్, నారమల్ల లక్ష్మీరాజం, యాకూబ్, బాబామీయా పాల్గొన్నారు.

కదిలిన కల్యాణ లక్ష్మి దరఖాస్తులు

●ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

కమాన్‌పూర్ : మండలంలో ఆరు నెలల నుంచి పెండింగులో ఉన్న కల్యాణ లక్ష్మీ దరఖాస్తులను పరిశీలించి ఆర్డీవో కార్యాలయానికి పంపినట్లు తహసీల్దార్ రాజమణి తెలిపారు. ఇటీవల ఆంధ్రజ్యోతి దినపత్రికలో కల్యాణ లక్ష్మీ కోసం ఎదురుచూపులు అనే కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు పెండింగ్‌లో ఉన్న 60 దరఖాస్తులను పరిశీలించి నిధుల మంజూరు కోసం ఉన్నతాధికారులకు పంపించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజమణి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం కోసం ఎలాంటి పైరవీలకు తావు లేదన్నారు. అర్హులు మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకొని నేరుగా తహసీల్దార్ కార్యాలయలో సంప్రదించాలని అన్నారు. కల్యాణ లక్ష్మితో పాటు ఇతర ధృవీకరణ పత్రాలకు కూడా ఎలాంటి పైరవీలు ఆస్కారం ఇవ్వమని తెలిపారు. కళ్యాణ లక్ష్మి దరఖాస్తులపై గెజిటెడ్ సంతకాలు అవసరం లేదని తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

మంథని : ప్రయాణికుల నుంచి సూచనలు, సలహాలు, ఫిర్యాదులు స్వీకరించడానికి గురువారం ఉదయం 11:30 గంటల నుంచి 12:30 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం మేకల మల్లేశం బుధవారం తెలిపారు. బస్సుల రవాణా విషయంలో సౌకర్యాల కల్పన, అసౌకర్యాల విషయంలో కాల్ చేసి తమ దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రయాణికులను కోరారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం

మంథని: మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో వంద శాతం లోన్లు వసూళ్ళు చేసినందుకు చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డిని టీకాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, మార్క్‌ఫెడ్ చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, సీఈవో సత్యనారాణ రావు, డీసీఎంఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో బుధవారం సన్మానించారు. లోన్ల చెల్లింపునకు రైతులు, ఎమ్మెల్యే పుట్ట మధు సహకరించడంతో తనకు ఈ సత్కారం జరిగినట్లు అనంతరెడ్డి తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యక్షుడు దేవళ్ల విజయ్‌కుమార్, డైరెక్టర్లు కాసిపేట సాంబయ్య, పుట్ట శంకర్ పాల్గొన్నారు.

గుండారంలో పౌర హక్కుల దినోత్సవం

కమాన్‌పూర్ : మండలంలోని గుండారం గ్రామంలో బుధవారం రెవెన్యూ అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో దళితులను దేవాలయాలకు అనుమతించకపోయిన, కులం పేరిట దూశించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో రెండు గ్లాసుల పద్దతి పాటిస్తే ఫిర్యాదు చేయాలన్నారు. కార్క్రమంలో సర్పంచ్ ఆకుల గట్టయ్య, ఆర్ఐ సునంద, వీఆర్వో పుష్పలత, సీనియర్ అసిస్టెంట్ పిట్టల సదయ్య, జేపీవో బొబ్బిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వంట గదుల నిర్మాణాలకు ఈజీఎస్ నిధులు

●మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు తప్పనున్న ఇక్కట్లు



గుంజపడుతులో నూతనంగా నిర్మించిన వంట గది

మంథని రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు బాధలు తప్పనున్నాయి. మండలంలో 58 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నిర్వాహకులు వంట చేయడానికి గదులు లేవు. పాఠశాల ఆవరణలోని చెట్ల కింద, ఆరు బయట వంట చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో వంట చేయడానికి ఇబ్బందులు ఏర్పడుతోంది. పలు పాఠశాలలకు ప్రహరీ లేకపోవడంతో వంట చేసే ప్రాంతంలో కుక్కలు, పందులు సంచరిస్తుండటంతో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈజీఎస్ పథకం కింద మొదటి విడతగా మండలంలోని 16 పాఠశాలలకు రెండు రకాల వంట గదులను మంజూరు చేశారు. మొదటి రకానికి రూ.2 లక్షలు, రెండో రకానికి 2.50 లక్షల నిధులను మంజూరు చేసింది. మండలంలోని గుంజపడుగు ఎస్సీ కాలనీ, మంథని ఎరుకలగూడెం, సిరిపురం, విలోచవరం, అక్కెపల్లి, ఆరెంద, కన్నాల, అడవిసోమన్‌పల్లి, మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జడ్పీహెచ్ఎస్ ఆరెంద, కన్నాల, ఎక్లాస్‌పూర్, గుంజపడుగు, మంథని బాలుర ఉన్నత పాఠశాలలతోపాటు పుట్టపాక, మంథని మజీదువాడ పాఠశాలలకు వంట గదులు మంజూరయ్యాయి. ఇప్పటికే గుంజపడుగు వంట గదల నిర్మాణం పూర్తి కాగా కొద్ది రోజుల క్రితం వాటిని ప్రారంభించారు. వంట గదులకు నిధులు మంజూరు కావడంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వంట గదులు లేని మరికొన్ని పాఠశాలకు నిధులు మంజూరు చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

వేగవంతంగా వంట గదుల నిర్మాణాలు

- అయూబ్‌ఖాన్, ఈజీఎస్ ఈసీ, మంథని



మండలానికి మంజూరైన వంట గదుల నిర్మాణ పనులను వేగవంతంగా చేపడుతున్నాం. ఇప్పటికే రెండు పూర్తికాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. పాఠశాలకు మంజూరైన వంట గదులను త్వరితగతిన పూర్తి చేసి హెచ్ఎంలకు అప్పగిస్తాం.

నిర్వాహకులకు తప్పనున్న తిప్పలు

- బండ రవి, విలోచవరం



ప్రభుత్వ పాఠశాలకు ఈజీఎస్ పథకంలో వంట గది మంజూరు కావడం సంతోషకరంగా ఉంది. వంట గది లేకపోవడంతో మధ్యాహ్న భోజనం వండే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో వారికి తిప్పలు తప్పనున్నాయి.

102 ఏళ్ల గణనాథుడికి ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న లోకే కుటుంబ సభ్యులు

మంథని : స్థానిక పెంజేరు కట్ట శ్రీహనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన 102 ఏళ్ల సిద్ధి, బుద్ధి సమేత గణనాథుడి వద్ద నాడు గణపతి ఏర్పాటు బృందంలో కీలక పాత్ర పోషించిన లోకే పెద్ద రామన్న కుటుంబ సభ్యులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న లోకే కుటుంబ సభ్యులు పూజ కోసం మంథనికి తరలివచ్చారు. అనంతరం భక్తులందరికి పెద్ద ఎత్తున్న అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో లోకే సుధాకర్, రాధాకిషన్, మణి, శరత్, రాంమోహన్, టెక్కెగారి కిట్టన్న, దహగం రాజలింగన్న పాల్గొన్నారు. కాగా స్థానిక శుభాష్ నగర్‌లోని శ్రీహనుమాన్ ఆలయంలో గౌడ సంఘం ఏర్పాటు చేసిన గణేశుడి వద్ద చంద్రుపట్ల అనసూర్యయమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రుపట్ల సునీల్ రెడ్డి బుధవారం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి మాట్లాడుతూ తమ ట్రస్టు ద్వారా పలు గణపతి మండపాల వద్ద అన్నదానం కార్యక్రమాలను భక్తుల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్మోహన్‌రావు, తిరుమలరావు, ముష్కే ఈశ్వరమ్మ, కేశం రమేష్, కొట్టె ప్రవీణ్ పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం : మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనిలో వినాయక విగ్రహం వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన, అన్నాదనం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్ : మండలంలోని బుర్రకాయ పల్లెలోని వినాయక మండపాలవద్ద మహిళలు కుంకుమ పూజలు చేయగా, జూలపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 108 తీరు పండ్లు, ఫలాహారాలతో నైవేద్యం సమర్పించారు.

క్రీడలతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

మంథని : వివిధ క్రీడా అంశాల్లో రాణించే విద్యార్థులకు, యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని మంథని సీఐ సీహెచ్. నటేష్ అన్నారు. బుధవారం జరిగిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ నటేష్ మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ ఉన్న వారికి పోలీస్, ఆర్మీ, రైల్వే లాంటి శాఖలతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల శాఖల్లో ఉద్యోగాలు సాధించడం చాలా అవకాశాలున్నాయన్నారు. ఇన్‌చార్జి ఎంఈవో లక్ష్మి, హెచ్ఎంలు గిరిధర్‌రెడ్డి, సతీష్, ఎస్‌జీఎస్ జోన్ కార్యదర్శి రాజమల్లయ్య, మండల కార్యదర్శి దొమ్మటి రవి, పీఈటీలు వల్లంభట్ల శ్రీనివాస్, మాధురి పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న సీఐ నటేష్

ఇంటర్వ్యూ



గర్భిణులు, మహిళలకు ఆరోగ్య లక్ష్మి పథకం వర్తింపు

రమావేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్

ఆరోగ్య లక్ష్మీ పథకంలో ఎవరు లబ్ధి పొందుతారు..?

ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు లబ్ధి పొందుతారు. మాతృ శిశుమరణాలు తగ్గించి, పిల్లల పోషణ స్థాయి మెరుగుపర్చడమే ఈ పథకం ముఖ్య లక్ష్యం.

కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు ఎన్ని గ్రాముల ఆహారం ఇస్తున్నారు..?

మండలంలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అన్నం 75 గ్రాములు, తల్లులకు 150 గ్రాములు, పప్పు పిల్లలకు 15 గ్రాములు, తల్లులకు 30 గ్రాములు, నూనే పిల్లలకు 5 గ్రాములు తల్లులకు 16 గ్రాములు ఇస్తున్నాం.

గర్భిణులు, పిల్లలకు పోషక అహారం అందిస్తున్నారా..?

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం గర్భిణులు, తల్లులకు, పిల్లలకు పోషక అహారం అందిస్తున్నాం. ప్రతి రోజు గర్భిణులు, బాలింతలకు గుడ్డు, 200ఎంఎల్ పాలు అందిస్తున్నాం. అంగన్‌వాడీలో పిల్లలకు ముఖ్యంగా పోషక ఆహారాలపై శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు సూచిస్తున్నాం.

- ముత్తారం

కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు

● మండపాల వద్ద మహిళల ప్రత్యేక పూజలు, అన్నదానాలు

కోల్‌సిటీటౌన్: గోదావరిఖనిలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం మండపాలవద్ద మహిళలు గోమాత పూజ, తులసి, భూమాత పూజలు చేయగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. విఠల్‌నగర్ లోని విష్ణు వెంకటేశ్వర మిత్ర మండలి ఆధ్వర్యంలో పల్లాపు సంపూర్ణ, వెంకటేశ్వర్లు గణపతి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. స్థానిక సంజయ్‌గాంధీనగర్‌లో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ద్వారకానగర్ మొదటి వీధిలో గణపతి మండపం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక తిలక్‌నగర్‌లో దుర్గా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ బక్కి రాజకుమారి హాజరయ్యారు.

కమిటీ అధ్యక్షుడు దామోదరశర్మ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సాంబారెడ్డి, నారాయణ, సదానందం, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, రామస్వామి, రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. బాలగణపతి సేవా సమితి కళ్యాణ్‌నగర్ ఆధ్వర్యంలో మండపం వద్ద నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, 21వ డివిజన్ కార్పొరేటర్ మేకల శారదసమ్మయ్యయాదవ్ హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తిప్పర్తి స్వామి, కేశెట్టి శ్రీరాములు, హరీష్, దిలీప్, మేరుగు శ్రీనివాస్, సాయికృష్ణ, రాకేష్, సునీల్, అమ్మకనకయ్య, సమ్మయ్య, కేశెట్టి సంతోష్, గంగుల వీరయ్య, ప్రతాప్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు. 23వ డివిజన్ సంజయ్‌నగర్‌లో జయశంకర్ గణేష్ మండప ప్రాంగణంలో గోమాత పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులిపాక శంకర్, పుల్లూరి లింగయ్య, కల్వల రాజయ్య, మాతంగి రాయమల్లు, ఈర్ల కొమురయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక మార్కండేయకాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాలనీవాసులకు ధర్మ పరిరక్షణపై సందేశ సభ నిర్వహించారు. ధర్మ జాగరణ సభ్యులు గొట్టి ముక్కల నారాయణచారి హాజరై హిందు ధర్మం విశిష్ఠతను తెలిపారు.



పూజలు చేస్తున్న మేయర్ లక్ష్మీనారాయణ



తులసి పూజ చేస్తున్న భక్తులు

జ్యోతినగర్ : ఎన్టీపీసీ ఏరియాలో వినాయక నవరాత్రోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. అన్నపూర్ణ కాలనీలో భగవాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి రామగుండం సీఐ వాసుదేవరావు, ఎన్టీపీసీ ఎస్ఐ చంద్రకుమార్ హాజరై భక్తులకు భోజనాన్ని వడ్డించారు.

యైటింక్లయిన్‌కాలనీ: జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జీఎం విజయబాబు ఇతర అధికారులు పూజలు చేసి అన్నదానంలో పాల్గొన్నారు. గణేష్‌నగర్ మండపంలో హోమం, అన్నదానం చేశారు. కేకేనగర్, గాంధీనగర్, జేకే టెంట్ హౌజ్ ఏరియాల మండపాల వద్ద భక్తులకు అన్నదానాలు చేశారు. వెంకట్రావ్‌పల్లె పరిధిలోని వివేకానందనగర్ గణనాథుని మండప నిర్వాహకులు నిస్సాహాయ ఆశ్ర మ చిన్నారులకు అన్నదానం చేశారు.



గోదావరికనిలో అన్నదానం



కాలనీలో భోజనం వడ్డిస్తున్న సీఐ, ఎస్ఐలు



జీఎం కార్యాలయంలో

మాదాసును పరామర్శించిన ఎంపీ బాల్క సుమన్



నివాళులర్పిస్తున్న ఎంపీ సుమన్

లక్ష్మీనగర్: ఇటీవలె పిత్రు వియోగం చెందిన సీనియర్ జర్నలిస్టు మాదాసు రామమూర్తిని బుధవారం పెద్దపల్లి ఎంపీబాల్క సుమన్ పరామర్శించారు. గోదావరిఖనిలోని రామమూర్తి నివాసంలో ఆయనను కలిసి సంతాపం ప్రకటించారు. రామమూర్తి తండ్రి బాణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీ వెంట టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కే మల్లయ్య, ఇతర నాయకులు ఉన్నారు.

నియామకం

కళ్యాణ్‌నగర్: తెలంగాణ విశ్వకర్మ జనసేన గోదావరిఖని పట్టణ అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన బొక్కనపెల్లి మూర్తిచారిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బైరాగి రాజమొగిలి తెలిపారు. ఈ సందర్భంగా మూర్తి మాట్లాడుతూ తెలంగాణ విశ్వకర్మ జనసేనపటిష్ఠతకు కృషిచేస్తానన్నారు.

'మూడు సంవత్సరాల్లో కార్పొరేషన్‌లో అభివృద్ధి శూన్యం'

కళ్యాణ్‌నగర్: మూడు సంవత్సరాల్లో రామగుండం కార్పొరేషన్‌లో అభివృద్ధి శూన్యమని, మేయర్ రూ.200కోట్లు ఖర్చు చేశానని చెబుతున్నా ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశా రో ప్రజలకు చెప్పాలని కాంగ్రెస్ నాయకులు బడికెల రాజ లింగం, గుమ్మడి కుమారస్వామి, కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, బొంతల రాజేష్ డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ గతంలో ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉందని, ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, ప్రజలు విశ్వాసంతో ఓట్లు వేస్తే మీ కోట్లాట మీకే అవుతుందని, తగాదాలతో అభివృద్ధిని మరిచిపోయారని, టీఆర్ఎస్‌ను ప్రజలు క్షమించరని తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలపై మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్ష చేపడితే పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్ సిద్ధిపేట, మహబూబ్‌నగర్‌లో మెడికల్ కళాశాల కావాలంటూ హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ పెట్టడం సిగ్గు చేటని, పెద్దపల్లి కళాశాలను వ్యతిరేకిస్తున్నాడని, ఇక్కడి ప్రజల అభివృద్ధి సుమన్‌కు అవసరం లేదని ప్రశ్నించయారు.

మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు అభివృద్ధి చూసి ఓర్వడం లేదని చెబుతున్నారని, అభివృద్ధి ఎక్కడ జరిగిందో ప్రజలకు చూపించాలని కోరారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వాఖ్యలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

కుంగిన డ్రైనేజీకి మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోల్‌సిటీటౌన్: రామగుండం కార్పొరేషన్ 21వ డివిజన్ మార్కండేయకాలనీలోని సాగర వీధిలో కుంగిన డ్రైనేజీపై 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి కార్పొరేషన్ స్పందించింది. డివిజన్ కార్పొరేటర్ మేకల శారదసమ్మయ్య బుధవారం కుంగిన డ్రైనేజీకి మరమ్మతులు చేయించారు. డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. కార్పొరేటర్ పర్యవేక్షణలో డ్రైనేజీ నిర్మాణ పనులు చేశారు.



డ్రైనేజీకి మరమ్మతులు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఎన్టీపీసీ ఉద్యోగులకు ఇ కార్డుల అందజేత



ఇ కార్డులను అందజేస్తున్న ఏజీఎం రమేష్

జ్యోతినగర్ : నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసేందుకు రూపొందించిన సొడెక్లో ఇ కార్డులను బుధవారం ఎన్టీపీసీ ఉద్యోగులకు పంపిణీ చేశారు. గతంలో వోచర్ల(స్లిప్పు) రూపంలో ఉద్యోగులకు కూపన్లు ఇచ్చారు. అయితే గుర్తింపు కార్మిక సంఘం విజ్ఞప్తి మేరకు ఇ కార్డులను జారీ చేశారని ఆ సంఘం నాయకులు ఉపేందర్, ఉదయ్‌కుమార్ తెలిపారు. ఇ కార్డుల వల్ల ఒక నెలలో కూపన్లో డబ్బులు మిగిలితే మరుసటి నెలలో క్యారీ ఫార్వడ్ అవుతుందని ఆయన తెలిపారు. గతంలో ఏ నెలలో కూపన్లను అదే నెలలో వినియోగించుకోవాల్సి వచ్చేదన్నారు. ప్రతి ఉద్యోగికి నెలకు 2400 నుంచి 2500 రూపాయల బ్యాలెన్సుతో ఇ కార్డులలో డబ్బులు జమ చేస్తారని తెలిపారు. కాగా, బుధవారం ఎన్టీపీసీ ఏజీఎం రమేష్ చేతుల మీదుగా ఇ కార్డులను గుర్తింపు కార్మిక సంఘం హెచ్ఎంఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ఉదయ్‌కుమార్ ఉపేందర్‌లకు అందజేశారు.

గణపతి సన్నిధిలో అక్షరాభ్యాసం..



అక్షరాభ్యాసం చేయిస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి

జ్యోతినగర్ : వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా అన్నపూర్ణకాలనీలో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో బుధవారం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. సరస్వతి పూజా కార్యక్రమాలో పాల్గొన్న రామగుండం జెడ్పీటీసీ సభ్యురాలు కందుల సంధ్యారాణి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. త్రిశూల్ యూత్ సభ్యులు చేస్తున్న స్వచ్ఛంద కార్యక్రమాలను సంధ్యారాణి అభినందించారు. కార్యక్రమంలో త్రిశూల్ యూత్ సభ్యులు మహేశ్, నవీన్, రాజు, వెంకటేశ్ పాల్గొన్నారు.

మనో చైతన్యలో సత్యసాయి భజన

కోల్‌సిటీటౌన్: గోదావరిఖని మానసిక విలాంగుల వృత్తి శిక్షణ కేంద్ర మనో చైతన్యలో బుధవారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భజన, కీర్తనల కార్యక్రమం నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బీ వెంకటస్వామి ఆధ్వర్యంలో విద్యార్థులతో సత్యసాయి కీర్తనలు, భజనలు చేయించారు. ఈ కార్యక్రమంలో పోషక కమిటీ అధ్యక్షుడు కృష్ణకుమార్, ఉపాధ్యాయులు, సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛపక్వాడకు ప్రతిరూపంగా నిలవాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 ఏరియాలో ప్రతి ఇల్లు స్వచ్ఛపక్వాడకు ప్రతిరూపంగా నిలవాలని జీఎం విజయబాబు పేర్కొన్నారు. బుధవారం పోతనకాలనీలో స్వచ్ఛపక్వాడలో భాగంగా కాలనీవాసులు, సేవా సమితి మహిళలతో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం జీఎం మొక్కలు నాటారు. ఈసందర్భంగా మహిళలతో స్వచ్ఛపక్వాడ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షురాలు సుచిత్రారాణి, ఎస్ఓటూ జీఎం రవీందర్, అధికారులు రామకృష్ణ, రాజారెడ్డి, జానకిరామారావులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక

పెద్దపల్లి రూరల్ : 2017-18 సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సెప్టెంబర్ 6న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల పరిధిలోని యువకులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు హాజరుకావాలని సూచించారు. మొత్తం 52 యూనిట్లుకు ఎస్‌బీహెచ్(ఏడీబీ)11, ఆంధ్రాబ్యాంకు 8, ఇండియన్ బ్యాంక్ 7, కేడీసీసీ బ్యాంకు 14, అప్పన్నపేట ఎస్‌బీఐ 12 యూనిట్లకు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

ధర్మారం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ డీఈవో వెంకటేశ్వర్‌రావుకు గురువారం ధర్మారం మండలానికి చెందిన ఉపాధ్యాయలు వినతిపత్రం సమర్పించారు. గురువారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో జరుగుతున్న ఉపాధ్యాయ శిబిరాన్ని సందర్శించిన డీఈవో వెంకటేశ్వర్‌రావుకు ఉపాధ్యాయులు మూకుమ్మడిగా వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం అనేది ఉద్యోగి వెట్టిచాకిరిగా భావిస్తున్నామన్నారు. ఏ వ్యవస్థలో లేని విధంగా దీనిని విద్యా వ్యవస్థకు ఆపాదించడం సరైన విధానం కాదని, వెంటనే సీపీఎస్‌ను రద్దు చేయాలని వారు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ఇందులో భాగంగానే ధర్మారం మండలంలోని ఉపాధ్యాయులు సామూహిక సెలవు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. డీఈవోకు వినతిపత్రం సమర్పించిన వారిలో టీసీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు భక్తు తిరుపతి, ప్రధాన కార్యదర్శి మంచికట్ల లక్ష్మీపతి, ఎంఈవో ఛాయాదేవి, పత్తిపాక హెచ్‌ఎం షేక్, జాగృతి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాడీ శ్రీనివాస్, సంపత్‌రావు, ఎం. కుమారస్వామి, జి.శ్రీనివాస్, కె. శ్రీనివాస్, ఎండీ మెహారాజ్, రవి ఉన్నారు.



ధర్మారంలో వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు తీరని నష్టం..

ఓదెల : సమైక్య రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థికంగా తీరని నష్టం వాటిల్లుతుందని టీటీయూ మండల అధ్యక్షుడు మంద గట్టయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం టీటీయూ ఆధ్వర్యంలో మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టయ్య మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో నూతన పెన్షన్ పథకం పేరిట సీపీఎస్‌ను ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నిర్దాక్షిణ్యంగా అమలు పరిచారని, దీంతో కుటుంబ భద్రత, సంరక్షణ వంటి సామాజిక అంశాలను గాలికి వదిలేశారని తెలిపారు. పెన్షన్ ఉద్యోగి హక్కుగా ఉన్నత న్యాయస్థానాలు ప్రకటించినప్పటికీ, నేటి వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను కొనసాగించడం వల్ల రిటైర్డ్ అనంతరం వర్తించనున్న ఆర్థికపరమైన ప్రయోజనాలు కోల్పోయి ఉద్యోగులంతా వీధిన పడే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో గట్టయ్య, కవీశ్వర్, సూత్రాల శ్రీనివాస్, కుమారస్వామి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ధర్మారం : మండల కేంద్రంతో పాటు ఎర్రగుంటపల్లి, బొమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈఈ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూడు గ్రామాల్లో బ్రేక్‌డౌన్ మరమ్మతు పనులు జరుగుతున్న నేపథ్యంలో కరెంట్ సరఫరాను నిలిపివేస్తునట్టు పేర్కొన్నారు. బుధవారం నుంచి అందుకు సంబంధించిన పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని ఆయన సూచించారు.

అవయవ దానంపై అవగాహన

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని మల్యాల మోడల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులకు అవయవ దానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ వ్యవహరించగా, ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ భీష్మాచారి పాల్గొని అవయవదానంపై అవగాహన కలిగించారు. ఒకరు నేత్రదానం చేయడం వల్ల ఇద్దరికి చూపు లభిస్తుందన్నారు. అలాగే అవయవాల దానం వల్ల 7 నుంచి 8 మందికి సహాయ పడవచ్చాన్నారు. శరీరం దానం చేయడంవల్ల కాబోయే డాక్టర్లకు ఉపయోగపడుతుందని ఆయన సూచించారు. సమావేశంలో హుజురాబాద్ డివిజన్ కన్వీనర్ నరహరి, రాజు, సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అసమానతలు దూరం

ఎలిగేడు : విద్యతోనే అసమానతలు దూరమవుతాయని తహసీల్దార్ సురేష్ అన్నారు. మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని దళితవాడలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే నేరప్రవృత్తికి దూరంగా ఉండవచ్చాన్నారు. సమాజంలో ఏం జరుగుతున్నది, ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచుకొని మరికొందరికి స్ఫూర్తిదాతలు అవుతారని పేర్కొన్నారు. ఎలాంటి కులవివక్షత, ఇతరత్ర పరిణామాలు చోటు చేసుకుంటే నేరుగా తమ దృష్టికి తెస్తే చట్టం తన పని చేసుకుపోతుందని పేర్కొన్నారు. ఎవరిని వదిలిపెట్టేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి ఎస్ఐ దేవేందర్, ఎంపీడీఓ వేణుగోపాల్‌రావు, ఆర్ఐ అమ్జద్, సర్పంచ్, ఉపసర్పంచ్‌లు రాసూరి దేవపాల, పల్లెర్ల వెంకటేశ్‌గౌడ్, ఎంపీటీసీ కాంపెల్లి విజయప్రభాకర్, హెచ్‌ఎం కుమారస్వామి, కార్యదర్శి పున్నమయ్య, వీఆర్వో తిరుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాయపేటకు తరలిన విద్యుత్ సిబ్బంది

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని పెద్దంపేట గ్రామపరిధిలోని రాయపేటలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అస్తవ్యస్తంగా ఉన్న విషయంగా ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి దృష్టికి మంగళవారం రైతులు తీసుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన ఈద శంకర్‌రెడ్డి విద్యుత్ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేయగా బుధవారం విద్యుత్ సిబ్బంది రాయపేటకు వెళ్లి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సవరించారు. విద్యుత్ ట్రాన్స్‌పార్మర్లు సవరించడం పట్ల ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డికి రాయపేట రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

సినిమా గ్రేడ్

సంగీత -పైసా వసూల్

శ్రీనివాస- పైసా వసూల్

వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు


మడకలో పూజలు నిర్వహిస్తున్న విజయరమణారావు

ధర్మారం: మండల కేంద్రంలో గణనాథులకు బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల్లో నిర్వాహకులు అన్నదానం చేశారు. గణనాథునికి మహిళలు ఘనంగా కుంకుమార్చన చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండ వినాయకుడికి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం సూర్య ఆధిత్య ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద పద్మశాలి సంఘం అధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతిప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి : మండల కేంద్రంలోని ఆంధ్రా బ్యాంకు సమీపంలోగల వినాయక మండపంలో బుధవారం ఎస్ఐ దేవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాటకుల అనిల్, సర్పంచ్ కొంజర్ల వెంకటయ్య వినాయకునికి ప్రత్యేక పజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మండపంలో నిర్వాహకులు సమకూర్చిన అన్నదానాన్ని భక్తులకు, ప్రజలకు అందించారు. కార్యక్రమంలో కుర్మసంఘం జిల్లా అధ్యక్షుడు పొట్యాల మల్లేశం, మేర శ్రీనివాస్, వంగపెల్లి వెంకటరమణ, గుడిపాటి సంతోష్‌రెడ్డి, కోడూరి సాంబయ్య, అమరగాని పర్శరాములుగౌడ్, అమరగాని శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో..

ఓదెల : . మండలంలోని మడక, రూపునారాయణపేటలోని వినాయకులను బుధవారం టీడీపీ జిల్లా అధ్యక్షుడు విజయరమణారావు దర్శించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంట రాములు, గ్యారవేని నాగరాజు, నోముల సాగర్‌రెడ్డి, నోముల ఇంద్రారెడ్డి, రమేష్, సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయకర్తల సమస్యలు పరిష్కరించాలి

జూలపల్లి : మండలంలో పనిచేస్తున్న సాక్షరభారత్ ఎంసీఓ, వీసీఓల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ పద్మావతికి వినతిపత్రం సమర్పించారు. ఎంసీఓ మారం వెంకటరమణ, వీసీఓలు ఇంజపూరి చంద్రయ్య, సూర్యనందం, శైలజ, మదు, కమల, పద్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాక్షరభారత్ మండల, గ్రామ సమన్వయకర్తలకు ప్రభుత్వం వెంటనే ఉద్యోగభద్రత కల్పించి పీఆర్‌సీ ప్రకటించాలని బుధవారం జడ్పీటీసీ పడాల తారకు వినతిపత్రం సమర్పించారు. జిల్లా సమన్వయకర్తల సంఘం అధ్యక్షుడు వంగ శ్రీధర్, వెంకన్న, రజిత, లఖిత, సత్యం, పోచయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సాక్షర భారత్ గ్రామ కోఆర్డినేటర్లు మండల కేంద్రంలో బుధవారం మొక్కలు నాటి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.


జూలపల్లి తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సమన్వయకర్తలు

నాటిన మొక్కలను సంరక్షించాలి

ఎలిగేడు : మొక్కలు నాటి వాటిని సరక్షించుకునే బాధ్యత యువత, స్వచ్ఛంద సంస్థలు తీసుకోవాలని జూలపల్లి ఎస్ఐ దేవేందర్ అన్నారు. మండలంలోని ర్యాకల్‌దేవుపల్లి గ్రామంలో లక్ష్మిఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొక్కలను నాటాడంతో పాటు గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు అనివార్యమన్నారు. మొక్కల పెంపకం ద్వారా కాలుష్య నివారణకు దోహదపడుతాయన్నారు. మొక్కలు నాటడం పట్ల లక్ష్మి ఫౌండేషన్ శ్రద్ధ చూపడం అభినందించదగ్గ విషయమన్నారు.. ట్రస్టు చైర్మన్ మడ్లపల్లి రాము, నారాయణ, ఎస్ఎంసీ చైర్మన్ నరేష్, వెంకటేశ్, సతీష్, అరుణ్‌రెడ్డి, క్రిష్ణాశేఖర్‌రెడ్డి, పాధ్యాయులు శ్రీనివాస్, బాలక్రిష్ణా, సంధ్య, పీసీ శ్రీనివాస్, సమ్మయ్య పాల్గొన్నారు.

నిమజ్జన స్థలం పరిశీలన


ఎల్లమ్మ చెరువును పరిశీలిస్తున్న చైర్మన్, సీఐ

పెద్దపల్లి టౌన్ : పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద ఆదివారం నిర్వహించే గణేష్ నిమజ్జన స్థలాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్, ఎలువాక రాజయ్య, సీఐ ఎడ్ల మహేశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా చెర్మెన్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు తాగు నీటి సౌకర్యంతో పాటు ఎక్కువ వెలుతురినిచ్చే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా విద్యుత్ శాఖ, మున్సిపాలిటీ, ఆర్అండ్బీ, పోలీస్ శాఖలు తగు చర్యలు తీసుకుంటాయన్నారు. సీఐ మాట్లాడుతూ గత ఏడాది సంతోషాలు, సంబరాల మధ్య గణేష్ నవరాత్రులు, నిమజ్జనం జరిగిందన్నారు. అంతకన్నా రెట్టింపు ఉత్సాహంతో నిమజ్జనం కార్యక్రమం ముగించుకోవాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నవరాత్రోత్సవాల నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ సూచనల ప్రకారం ఊరేగింపు జరుపుకోవాలన్నారు. ఎల్లమ్మ చెరువు వద్ద రెండు భారీ క్రేన్లతో నిమజ్జనం చేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. రాత్రి పన్నెండు గంటల లోపు గణేష్ నిమజ్జనం ముగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై జగదీష్, మున్సిపల్ ఏఈలు తిరుపతి, శరణ్‌తేజతో పాటు రామ్మోహన్‌రెడ్డి, ఉనుకొండ మధు, రాజు, రాపర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

కలెక్టరేట్: పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ అన్నారు. బుధవారం టీఎన్‌జీవో, పెన్షనర్ల సంఘం, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ బైక్ ర్యాలీని ఐబీగెస్ట్‌హౌజ్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అనంతరం బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పాలించే నాయకులకు జీవిత కాలం పాటు పెన్షన్ పొందేలా చట్టం ఉందని, 30 సంవత్సరాలకుపైగా ప్రజల కోసం ఉద్యోగం చేసే వారికి మాత్రం ఎటువంటి ప్రయోజనం లేకుండా సీపీఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడం, ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులందరూ సామూహిక సెలవుతో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి, ఉద్యోగులంతా సిద్ధం అయ్యారని అన్నారు. సెప్టెంబర్ 1న జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాలకు ఉద్యోగులు హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో జిల్లా కోకన్వీనర్ రాంకిషన్‌రావు, ఆవుల శంకర్, రాజమల్లయ్య, తేజనమూర్తి, రంగు శంకరయ్య, కిషన్‌రావు, మధునయ్య, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ వైపు ఆకర్షితులవుతున్న యువత

పెద్దపల్లి టౌన్ : భారతీయ జనతా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సిరిఫంక్షన్‌హాల్ సోషల్ మీడియా సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వివేకానందం, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్కం సునీల్‌రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలని కూడా సోషల్ మీడియాలో వివరించాలన్నారు. నరేంద్రమోదీ పాలనను చూసి యువకులు పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, వారిని గుర్తించి పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. సురేష్‌గౌడ్, కర్రె సంజీవరెడ్డి, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, శ్రీకాంత్, కాంత్రి, పర్శ సమ్మయ్య, జ్యోతిబస్, సుమన్, రంజిత్‌రెడ్డి, శైలేందర్, ఉప్పు కిరణ్, వున్న సంతోష్, రమణరావు, సదయ్య, సాగర్, నాగరాజు, రాజేందర్, అజయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వివేకానంద

బతుకమ్మ చీరల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

● ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి

కలెక్టరేట్ : బతుకమ్మ చీరల పంపిణీని పకడ్బందీగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీఓలతో బతుకమ్మ చీరల పంపిణీపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 18, 19 తేదీలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ప్రజలంతా కులమతాలకతీతంగా బతుకమ్మ, దసరా పండుగను జరుపుకుంటారన్నారు. తెలంగాణ ప్రజల జీవితాలతో ముడిపడిన పండుగని, కుటుంబ బంధాలకు పండుగ ప్రతీకలాంటిదని, అందుకే ప్రజలు మరింత సంతోషంగా ఈ పండుగను జరుపుకోవటానికి చీరలు పంపిణీకి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర పండుగ నాడు కులమతాలతో సంబంధం లేకుండా ప్రతి ముస్లిం, క్రైస్తవ పేద మహిళలకు కూడా చీరలు పంపిణీ చేస్తామని, వీటికి మండలానికి ఒక ప్రత్యేక అధికారి ఉంటారని, ఎంపీడీఓలు, ఏపీఓలు కలిసి మండలాల వారిగా రేషన్ షాప్‌ల వివరాలు ఆహారభద్రత కార్డు ఉన్న వారి వివరాలు సేకరించాలన్నారు. అర్హులైన వారికి పంపిణీ చేసేటప్పుడు ఆధార్‌కార్డు నంబర్, సంతకం తీసుకోవాలన్నారు. గ్రామాల వారీగా పంపిణీ బాధ్యత ఒక కమిటీ వీఆర్వో, పంచాయతీ సెక్రటరీకి బాధ్యతలు ఉంటాయన్నారు. హరితహారంలో ఉన్న ప్రత్యేక అధికారులే ఈ కార్యక్రమానికి ఉంటారన్నారు. చీరలను స్కూల్, గ్రామపంచాయతీలలో పంచాలని, వీటిని మండలాల వారిగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆ రోజు స్థానిక ఎంపీపీలు, ప్రజాప్రతినిధులతో పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. చీరలను జాగ్రత్తగా భద్ర పరచాలని, స్థానిక వీఆర్వోలకు ఆ సామగ్రిపై బాధ్యత అప్పగించాలన్నారు. గ్రామస్థాయి కమిటీలు సెప్టెంబర్ 5 లోపు జాబితా ఇవ్వాలని, చీరల పంపిణీ రూట్ మ్యాప్ ఎంపీడీఓలు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇన్‌చార్జి డీఆర్వో అశోక్‌కుమార్, ఆర్డీఓ పద్మయ్య, డీఎఫ్ఓ కృష్ణమాచారి, ఇన్‌చార్జి డీఆర్‌ఓ ప్రేంకుమార్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

'సిస్టర్ రూత్‌ది ముమ్మాటికి హత్యే'


మాట్లాడుతున్న ప్రజా సంఘాల నేతలు

జ్యోతినగర్ : ఎన్టీపీసీ కృష్ణానగర్‌లోని ఒక చర్చికి సంబంధించిన సిస్టర్ రూత్‌ది సహజ మరణం కాదని, ఆమె హత్యకు గురైందని వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు ఆరోపించారు. బుధవారం ఎన్టీపీసీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైతన్య మహిళా సమితి రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి శిల్ప, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు ఎన్.కృష్ణ, తెలంగాణ ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర కన్వీనర్ కోట శ్రీనివాస్, రైతు సమస్యల సాధన సమితి అధ్యక్షుడు మల్లయ్య తదితరులు మాట్లాడుతూ సిస్టర్ రూత్ మరణంపై మొదటి నుంచి తాము, ఆమె బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నామని, రూత్ మృతి విషయంలో సంబంధిత చర్చి నిర్వాహకులు భిన్నమైన అభిప్రాయాలు వెలిబుచ్చారన్నారు. మొదట గుండెపోటుతో చనిపోయిందని, మాత్రలు మింగడంతో చనిపోయిందని ఇలా చర్చికి చెందిందని భిన్నమైన అభిప్రాయాలు చెప్పారని, అలాగే రూత్ ఆత్మహత్య చేసుకునే మనస్తత్వం కాదని ఆమె బంధువులు చెప్పారన్నారు. గత జూన్ 7న రూత్ చనిపోతే ఆమె బంధువులకు సమాచారం ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేశారన్నారు. రూత్ మృతదేహం నల్లగా మారిందని, చెవులు, ముక్కు నుంచి రక్తం వచ్చిందని, దీనికి సంబంధించిన ఫొటోలు కూడా ఉన్నాయన్నారు. రూత్ మరణ సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వకుండా శవాన్ని హైదరాబాద్‌కు తరలించి, ఖననం ఎలా చేశారని వారు ప్రశ్నించారు. రామగుండం సీపీ జోక్యం చేసుకొని సమగ్రమైన విచారణ జరిపి వాస్తవాలను బయటకు తీసి, దోషులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో నాయకులు రాజయ్య, రాంచందర్, క్రాంతి, రామలక్ష్మి సుచరిత పాల్గొన్నారు.

చర్చిలో విచారణ జరిపిన నిజ నిర్ధారణ కమిటీ

రూత్ మృతికి సంబంధించి వాస్తవాలను తెలుసుకునేందుకు బుధవారం ప్రజా సంఘాల నాయకులతో కూడిన నిజ నిర్ధారణ కమిటీ కృష్ణానగర్ చర్చిలో విచారణ చేపట్టింది. చర్చికి సంబంధించి మహిళలు, ఇతర వ్యక్తులను సభ్యులు విచారించారు. అయితే నిజనిర్ధారణ బృందాన్ని మొదట లోపలికి రానీవకుండా చర్చి నిర్వాహకులు అడ్డుకున్నారు. పోలీసుల రంగ ప్రవేశంతో సభ్యులు లోపలికి వెళ్లి విచారణ చేశారు. ఖననం చేసిన రూత్ మృతదేహానికి గత నెలలో గాంధీ ఆసుపత్రి ఫొరెన్సిక్ వైద్యులు పోస్టుమార్టం (ఎజ్యుమేషన్) చేసిన విషయం తెల్సిందే. ఎజ్యుమేషన్ రిపోర్టు వారం రోజుల్లో వచ్చే అవకాశమున్నట్లు సమాచారం.

టీఎస్ జెన్‌కో కాంట్రాక్టు కార్మికుల ఆందోళన


ఆందోళన చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

అంతర్గాం : టీఎస్‌జెన్‌కో రామగుండం బీ థర్మల్ విద్యుత్ కేంద్రంలో కాంట్రాక్టు కార్మికుల ఉద్యోగ నియామకాల్లో అర్హత లేని వారికి పర్మినెంట్ చేస్తున్నారని నిరసిస్తూ బుధవారం సాయంత్రం ముగ్గురు కాంట్రాక్టు కార్మికులు ప్లాంట్ చిమ్ని ఎక్కారు. మరో ఇద్దరు సమీపంలోని టవర్ ఎక్కి ఆందోళనకు దిగారు. దీంతో బీ ప్లాంట్ మెయిన్ గేట్ ఎదుట తరలివచ్చి కాంట్రాక్టు కార్మికులు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. రాత్రి 7గంటల వరకు ఆందోళనకారులను చిమ్ని టవర్ ఎక్కి యువకులను చూసేందుకువెళ్లకుండా ఎస్‌పీఎఫ్ ఎస్ఐ ఈశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఎస్పీఎఫ్ జవాన్లు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. దీంతో బీ థర్మల్ ఎస్ఈ విజేందర్‌తో పాటు ప్లాంట్ డీఈ, ఏఈలు చిమ్ని టవర్ ఎక్కి నిరసన తెలుపుతున్న ఎండీ ఖలీమ్, మొహినోద్దీన్, ఎస్డీ తాహీద్, ఎం మోహన్, జే నాగరాజులను సముదాయించి రాత్రి 7గంటల అనంతరం కిందకు దింపారు. కాగా రామగుండం బీ థర్మల్ ఉన్నతాధికారుల అవకతవకల ఫలితంగా తమకు పర్మినెంట్ జాబితాలో చోటు దక్కడం లేదని బాధిత కాంట్రాక్టు కార్మికులు వాపోతున్నారు. అర్హులైనవారందరిని పర్మినెంట్ చేయని పక్షంలో తమ ఉద్యమ సత్తా చూపిస్తామని, ఎస్పీఎఫ్ ఎస్ఐ ఈశ్వర్ అనుసరించి వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధిత కార్మికులు తెలిపారు.

ఏఎస్ఎఫ్ మండల కమిటీ నియామకం

కలెక్టరేట్: ఏఐఎస్ఎఫ్ మండల కమిటీని నియామకం చేసినట్లు ఆ సంఘం జిల్లా కన్వీనర్ బాలసాని లెనిన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ మండల శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా కనుకుంట్ల సుమన్, ప్రధాన కార్యదర్శిగా కల్వల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఇంతియాజ్, సహాయ కార్యదర్శిగా రాకేష్‌ను నియమించినట్లు తెలిపారు. ఒద్దిమాని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ రుణాలకు ఇంటర్వ్యూ

పెద్దపల్లి టౌన్: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరానికిగాను రుణాలు పొందడానికి దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు నగరపంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ఇంటర్వ్యూలకు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలలో హాజరు కావాలని సూచించారు.

9న లోక్ ఆదాలత్

కలెక్టరేట్ : మండలంలోని రంగంపల్లి కోర్టులో సెప్టెంబర్ 9న లోక్ ఆదాలత్, లీగల్ లిటరసీ క్యాంపును నిర్వహించనున్నట్లు చైర్మన్, మండల లీగల్ సర్వీస్ కమిటీ పట్టాభి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో సివిల్, గృహహింస, భూ ఆక్రమణ కేసులు, వివాహ సంబంధిత, క్రిమినల్ కేసులపై పరిష్కరించుకోవచ్చన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	86.00	95.00
విత్‌స్కిన్	136.00	140.00
స్కిన్‌లెస్	170.00	170.00
బోన్‌లెస్	300.00	350.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వీసీగా చిరంజీవులు

కరీంనగర్ టౌన్: శాతవాహన యూనివర్సిటీ ఇన్‌చార్జి వైస్ ఛాన్స్‌లర్‌గా టి.చిరంజీవులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ మెట్రో పాలిటిన్ డెవలప్‌మెంట్ అథార్టీ కమిషనర్‌గా కొనసాగుతున్న చిరంజీవులును ఇన్‌చార్జి వైస్‌ఛాన్స్‌లర్‌గా ప్రభుత్వం నియమించడంతో ఆయన బుధవారం యూనివర్సిటీలో రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి నుంచి బాధ్యతలను స్వీకరించారు. అయితే మూడేళ్ళుగా ఇన్‌చార్జి పాలన కొనసాగుతుండటంతో విద్యావేత్తలు, విద్యాభిమానులు, విద్యార్థులు పూర్తిస్థాయి వీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మళ్ళీ ఇన్‌చార్జి వీసీగా నియమించడంపై విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి వీసీ లేకపోవడంతో శాతవాహన యూనివర్సిటీలో అభివృద్ధి కుంటుపడుతుందని, కొత్త కోర్సుల ఏర్పాటు, ఖాళీల భర్తీ, ఇతర సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇన్‌చార్జి వీసీగా బాధ్యతలను స్వీకరించిన చిరంజీవులను యూనివర్సిటీ రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, ఇతర అధ్యాపకులు,ఉద్యోగులు కలిసి అభినందనలు తెలిపారు.

ఎరుకల యువకులు అన్నిరంగాల్లో ముందుకు సాగాలి

● ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్
● జిల్లా స్థాయి ఎరుకల కబడ్డీ పోటీలు ప్రారంభం



పోటీల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి ఈటల

కరీంనగర్ స్పోర్ట్స్: ఎరుకల యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఎరుకల యువకుల కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల గిరిజనుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి, అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. అనంతరం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, ఇల్లంతకుంట జడ్పీటీసీ సిద్ధం వేణు,రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి, ఉపాధ్యక్షుడు తిరుపతి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, సార్ల అంజనీ ప్రసాద్, రెవెల్లి అనిల్, కెమసారం అనిల్, బిజిలి జంపి, రవి, తిరుపతి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

టీచర్లు మందలించారని.. పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం:మండలంలోని కోజన్‌కొత్తూర్ గ్రామానికి చెందిన పదో తరగతి విద్యార్థిని మనస్తాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... కోజన్ కొత్తూర్ గ్రామానికి చెందిన తోట సాత్విక(14) అలియాస్ సోని అనువిద్యార్థిని ఇబ్రహీంపట్నంలోని జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. బుధవారం పాఠశాలకు వెళ్ళిన సాత్వికను ఓ ప్రేమ వ్యవహారంపై సంబంధించి ముగ్గురు ఉపాధ్యాయులు ప్రశ్నించి మందలించినట్లు సమాచారం. దీంతో మనస్తాపం చెందిన సాత్విక సాయంత్రం ఇంటికి వచ్చి ఇంట్లోని దూలానికి చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. ఎస్ఐ రామ్ నాయక్ సంఘ టన స్థలాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. కాగా సాత్విక ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై పోలీ సులు ఆరా తీస్తున్నారు.



రోధిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్లో మృతి చెందిన సాత్విక)

వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ దాడి

● ఇద్దరు విటులు, నిర్వాహకురాలి అరెస్టు

కరీంనగర్ క్రైం : కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో గల ఒక ఇంట్లో వ్యభిచారం నడిపిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం దాడి చేసి ఇక నిర్వాహకురాలిని, ఒక యువతి, ఇద్దరు విటులనుఅదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... కరీంనగర్‌లోని కోతిరాంపూర్‌లో కాళిదాసు అనసూర్య యువతులను తీసుకొచ్చి వ్యభిచారం నడిపిస్తున్నారన్నసమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసింది. ఈ దాడిలో వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తికి చెందిన ఒక యువతితోపాటు ఎల్ఎండీ కాలనీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎండీ నవీద్‌ఖాన్, కరీంనగర్‌లోని శేషమహల్‌కు చెందిన ఇమ్రాన్‌ఖాన్ అనే ఇద్దరు విటులు పట్టుబడ్డారు. ఈనలుగురిని కరీంనగర్ ఒకటవ ఠాణా పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పట్టుబడిన యువతికి కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం సదన్‌హోంకు తరలించారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ సీఐ గౌస్‌బాబా, ఎస్ఐలు కిరణ్, సంతోష్, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఉరేసుకొని ఇద్దరు ఆత్మహత్య

వీణవంక: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి మధునయ్య (38) అనే వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం...కొంతకాలంగా మధునయ్య కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఆసుపత్రికి వెళ్లిన తగ్గకపోవడంతో మనస్తాపానికి గురైన మధునయ్య ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దామోదర్‌రెడ్డి తెలిపారు.

చందుర్తిలో...

మండలంలోని జోగాపూర్ గ్రామంలో సంతానం కలగడం లేదని మనోవేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కాదాసు కమలాకర్ (42) అనే వ్యక్తికి మొదటి భార్య చనిపోవడంతో కోరుట్ల మండలం కల్లూరుకు చెందిన పద్మ అనే మహిళతో రెండో వివాహం చేసుకున్నాడు. గతంలో కూడా పిల్లలు కలగడం లేదని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. మంగళవారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లిన కమలాకర్ బుధవారం ఉదయం గ్రామశివారులోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఠాణా నుంచి దొంగ పరారీ

జగిత్యాల టౌన్ : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ నుంచి ఓ దొంగ కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. జంబిగద్దె ప్రాంతానికి చెందిన సదరు వ్యక్తి గతంలో ఓ బైక్ దొంగతనం కేసుతో పాటు, ఇటీవల పార్క్ దగ్గర దొంగతనం చేసినట్లు పోలీసులు సీసీ పుటేజీ ద్వారా ఆధారాలు సేకరించారు. ఆయనను అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా, పోలీసుల కళ్లుగప్పి పారిపోయినట్లు తెలిసింది. దీనిపై సీఐ ప్రకాష్‌ను వివరణ కోరగా అలాంటిదేమీ లేదు. దొంగ కాదు.. విచారణ కోసమే తీసుకువచ్చి వదిలిపెట్టామన్నారు.

పెంబట్లలో కలకలం

● దుబ్బరాజన్న ఆలయ ప్రధాన అర్చకుడు ఆత్మహత్యాయత్నం

సారంగాపూర్ : మండలంలోని పెంబట్లలో కలకలం రేగింది. గ్రామంలో ఉన్న దుబ్బరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పనిచేస్తున్న శానకొండ కైలాసం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి అడ్డుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శానకొండ కైలాసం చాలాకాలంగా శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకునిగా పని చేస్తున్నాడు. ఆయనకు ఆలయ సమీపంలోనే కొంతభూమి ఉంది. ఇటీవల ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కమిటీ నిర్ణయించగా, దేవాలయానికి ఎదురుగా ఉన్న కొంతభూమిని ఆలయ అభివృద్ధి కోసం ఉచితంగా ఇస్తానని ప్రధాన అర్చకుడైన శానకొండ కైలాసం ముందుకు వచ్చాడు. ఈమేరకు బుధవారం ఆ భూమిలో ఉన్న టేలాలను తొలగించే ప్రక్రియను గ్రామస్తులు చేపట్టారు. లీజుకు తీసుకున్నవారు కొంతగడువు కావాలని కైలాసంను కోరడంతో కొద్దిరోజులు ఆగాలంటూ గ్రామస్తులకు సూచించారు. దీంతో గ్రామస్తులకు, ఆలయ ప్రధాన అర్చకునికి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ప్రధానఅర్చకుడు కైలాసం బుధవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా, స్థానికులు గమనించి అడ్డుకున్నారు. ఈ సంఘటన గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలుశిక్ష

కరీంనగర్ క్రైం : మోతాదుకు మించి అధికంగా మద్యం సేవించి ఆటో నడుపుతూ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన ఆటో డ్రైవర్‌కు రెండున్నర నెలల జైలు శిక్షను విధిస్తూ కరీంనగర్ కోర్టు బుధవారం సంచలన తీర్పు వెలువరించింది. కరీంనగర్ ట్రాఫిక్ సీఐ ఎస్ సదానందం తెలిపిన వివరాల ప్రకారం....కరీంనగర్‌లో నిర్మనగడ్డ ప్రాంతానికి చెందిన షేక్ యూసుఫ్(28) కు రెండు నెలల 18 రోజుల జైలుశిక్షను విధిస్తూ క రీంనగర్ అడిషనల్ పిడి ఎం కోర్టు జడ్జి ఏప్రదీప్ తీర్పు ను వెలువరించారు. కరీంనగర్‌లోని బస్టాండ్ ఇన్‌గేట్ వద్ద ఏప్రిల్ నెలలో కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలలో షేక్ యూసుఫ్ మద్యం సేవించి ఆటో నడుపుతూ బ్రీత్‌ఎనలైజర్ పరీక్షలో 142 శాతం ఆల్కాహాల్ ఉన్నట్లు దొరికిపోయా డు. ఆ తరువాత అతనికి పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరచిన సందర్భంలో తను మద్యం సేవించలేదని యూసుఫ్ వాదించాడు. దీంతో కేసు వాయిదా నడిచింది. ఈకేసులో బుధవారం యూసు ఫ్ హాజరుకాగా వాదనల అనంతరం రెండునెలల 18 రోజుల జైలు శిక్షను విధిస్తూ జడ్జి తీర్పు వెలువరించారు. ఇలాంటి కేసుల్లో ఇంత వరకు రెండున్నర నెలల శిక్షవిధించటం ఇదే మొదటిదని పోలీసులు తెలిపారు.

చేయని నేరానికి దుబాయ్‌లో జైలు పాలు

● మూడేళ్లుగా జైలులోనే మగ్గుతున్న కన్నాపూర్‌వాసి
● క్షమాభిక్ష పెట్టాలంటూ కుటుంబ సభ్యుల వేడుకోలు
● దుబాయ్‌లో 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : ఉన్న ఊరిలో ఉపాధి తగ్గడం, కుటుంబ భారం పెరగడంతో స్థానికంగా ఆదాయ వనరులు పెంచుకునే అవకాశాలు లేక అప్పు చేసి దుబాయ్ వెళ్లి అక్కడ చేయని నేరానికి జైలులో పడ్డాడు. దాదాపు రెండేళ్లకు పైగా జైలు జీవితం గడుపుతున్నాడు. జగిత్యాల మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన మోటం నరేష్ ఆర్ఎంపీ వైద్యునిగా పనిచేస్తుంటారు. ఈయనకు భార్య లక్ష్మితో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఊరిలోనే ఆర్ఎంపీ వైద్యునిగా పని చేసుకునే ఆయనకు ఉపాధి తగ్గుతూ వచ్చింది. కూతురు, కుమారుడు పెరిగి పెద్దవారు అవుతుండటంతో వేరే పని చేసుకునేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండాపోయింది. అదే సమయంలో ఆయన అనారోగ్యం బారిన పడ్డాడు. పలుచోట్ల చికిత్సలు చేయించుకోవడంతో కాస్త మెరుగుపడింది. దీంతో ఆయన అప్పు చేసి దుబాయ్ వెళ్లాడు. కొన్నాళ్లకు అక్కడ అనారోగ్యం బారిన పడ్డాడు. ఇంటికి ఫోన్ చేసి గతంలో వాడిన మందులు పంపాలంటూ సూచించాడు. దీంతో ఆయన భార్య లక్ష్మి దుబాయ్‌కు మందులు పంపింది. ఎప్పటిలాగే మందులు వేసుకుంటుండగా, అక్కడ రవి అనే వ్యక్తి పరిచయం అయ్యాడు. తనకు కాళ్ల నొప్పులు ఉన్నాయని, గోలీలు ఇవ్వాలంటూ పేర్కొనడంతో తన వద్ద ఉన్న గోలీలు ఇచ్చాడు. దానిని ఫోటోలు తీసి అక్కడి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు నరేష్‌ను అరెస్టు చేసి డ్రగ్స్ అమ్ముతున్నారంటూ జైలులో పెట్టారు. దాదాపు రెండేళ్లుగా ఆయన అక్కడే జైలు జీవితం గడుపుతున్నారు. దీంతో ఆయనపై ఆధారపడిన కుటుంబసభ్యులు బిక్కుబిక్కుమంటున్నారు. అయితే నరేష్‌పై డ్రగ్స్ అమ్ముతున్న కేసు మోపడంతో అక్కడి కోర్టు నరేష్‌కు 24 ఏళ్ల జైలు శిక్ష విధించిందని ప్రవాస కార్మిక నాయకుడు కడార్ల రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఆయన ఇప్పట్లో వచ్చే అవకాశం లేకపోవడంతో భారత కౌన్సిలేట్‌కు, ప్రధాన మంత్రికి కూడా విన్నపాలు చేశామని తెలిపారు. 2014, డిసెంబర్ 22 నుంచి భారత కౌన్సిలేట్‌తో సంప్రదింపులు చేస్తున్నామని, అయినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. నిజానికి 2011లో ఖైదీల బదిలీ ఒప్పందం జరిగినప్పటికీ అది అమలుకు నోచుకోవడం లేదు. ఒక వేళ ఒప్పందం అమలైతే నరేష్‌ను హైదరాబాద్ జైలుకు తరలించే వెసులుబాటు ఉంటుంది. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ పట్ల తెలంగాణ ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అబుదాబి ప్రెసిడెంట్ షేక్ ఖలీఫా బిన్ జాహెద్ అల్ నహియాన్ ఇటీవల ఈద్ అల్ అదా సందర్భాన్ని పురస్కరించుకుని 803 మంది ఖైదీలకు క్షమాభిక్ష అందించారు. వీరంతా జైలు శిక్ష అనుభవిస్తున్నవారు. ఆయా ఖైదీలకు సం బంధించి సెటిల్‌మెంట్లు, ఆర్థిక పరమైన విషయంపై ఖలీఫా వివిధ శాఖలకు స్పష్టమైన ఆదేశాలు అందించారు. తెలిసో, తెలియక చేసిన తప్పులకు జైలు శిక్ష ఎదుర్కొంటున్న ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం వల్ల వారిలో మార్పు రావడంతో పాటు ఖైదీల కుటుంబాల్లో ఆనందం నింపాలనే ఆలోచనతో ఖలీఫా నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇందులో జగిత్యాల మండలంలోని కన్నాపూర్‌కు చెందిన మోటం నరేష్‌కు కూడా అవకాశం కల్పించాలని ఇండియన్ కౌన్సులేట్ అధికారి తగు చర్యలు తీసుకోవాలని రంజిత్ కుమార్ కోరుతున్నారు.



రోదిస్తున్న నరేష్ భార్యా పిల్లలు, తల్లి (ఇన్‌సెట్లో నరేష్)

బీజేపీ పోరుబాట

● అర్హులందరికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్
● తహసీల్ కార్యాలయం ఎదుట ఆందోళన


మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

డబుల్ బెడ్‌రూంల ఇళ్ల పథకం, దళితులకు మూడెకరాల భూమి అంశాలను భారతీయ జనతా పార్టీ పోరాట అస్త్రాలుగా ఎంచుకుంటున్నది. ఈ రెండు పథకాల అమలు తీరును ప్రశ్నిస్తూ ప్రజాందోళనలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయంగా బలోపేతం కావాలని వ్యూహం రూపొందించుకున్నది. ఇందులో భాగంగానే కరీంనగర్ జిల్లాశాఖ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో బుధవారం రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పాదయాత్రను ప్రారంభించారు.

● డబుల్ బెడ్‌రూం ఇళ్లపై..

చిగురుమామిడి మండలం రామంచలో 460 కుటుంబాలుండగా, 40 ఇళ్లను మాత్రమే మంజూరు చేసి ఇప్పటి వరకు ఒక్క ఇంటిని కూడా నిర్మించకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సీ ఉపకులమైన మాస్టీ కులస్థులకు 40 ఇళ్ల కాలనీ మంజూరు చేస్తామని చెప్పి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కేవలం ఆరు ఇళ్లు కేటాయించారు. మిగతా 34 ఇళ్లు ఇతర కులాల వారికి మంజూరు చేయడంపై ఆ కులస్తులు ఆందోళనబాట పట్టారు. జిల్లా వ్యాప్తంగా 5,284 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు కాగా మూడున్నర సంవత్సరాల్లో కేవలం 279 ఇళ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారు. ఇందులో ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరులో 200 ఇళ్లను పూర్తి చేశారు. ఈ గ్రామంలో కూడా మరో 47 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉన్నది. మంజూరైన ఇళ్లలో ఒక శాతం కూడా పూర్తి కాలేని పరిస్థితి జిల్లాలో నెలకొని ఉన్నది. దీంతో జిల్లావ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది.

● గ్రామ గ్రామాన పాదయాత్రలు..

ఈ అసంతృప్తిని బీజేపీ అనుకూలంగా మలుచుకునేందుకు ఆందోళన కార్యక్రమంగా తీర్చిదిద్దాలని భావించి మహా పాదయాత్రకు రూపకల్పన చేసింది. రామంచ నుంచి రాష్ట్ర రాజధాని వరకు డబుల్ బెడ్‌రూంల ఉద్యమం అనే పేరిట ముందుకు తీసుకపోవాలని జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. పలు గ్రామాల నుంచి పాదయాత్రలు నిర్వహించి తహసీల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి అర్హులైన ప్రజలందరి నుంచి డబుల్ బెడ్‌రూంల ఇళ్ల కోసం దరఖాస్తులు సేకరించి తహసీల్దార్లకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. రామంచలో 200 మంది అర్హులు డబుల్ బెడ్‌రూంల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. రామంచ గ్రామస్థులతోపాటు బీజేపీ కార్యకర్తలు రామంచ నుంచి ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన చిన్నముల్కనూరు మీదుగా చిగురుమామిడి తహసీల్ కార్యాలయం వరకు 12 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. సుమారు 500 మంది ఈ యాత్రలో పాల్గొనగా ఇందులో అత్యధికులు మహిళలే కావడం విశేషం. పాదయాత్రలో ప్రధానంగా కేంద్రం రాష్ట్రానికి విడుదల చేస్తున్న నిధులు, వివిధ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి కేంద్రం 90 వేల ఇళ్ల నిర్మాణాల కోసం ఒక్కొక్క ఇంటికి లక్షా 60 వేల రూపాయల చొప్పున మంజూరు చేస్తే తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల మంజూరు చేయకుండా తన వంతు వాటాగా డబ్బు ఇవ్వకా డబుల్ బెడ్‌రూంల ఇళ్లు పూర్తికాకుండా చేస్తున్నదని ప్రజలకు నొక్కిచెప్పారు. రైతు సమన్వయ సంఘాల పేరిట టీఆర్ఎస్ వారితో కమిటీలు వేసి రైతులను భూముల విషయంలో బెదిరిస్తూ తమ చెప్పుచేతల్లో ఉంచుకోవడానికి చూస్తున్నారని ప్రజల్లో ప్రచారం చేస్తున్నారు.

● హామీలను విస్మరిస్తున్న ముఖ్యమంత్రి..

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

మహాపాదయాత్రను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఆశచూపి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ దాన్ని అమలు చేయడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్రం 90 వేల ఇళ్లకు నిధులు విడుదల చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలను మభ్యపెడుతున్నదని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా వారిని మరోసారి దగా చేసిందని అన్నారు. కేజీ టు పీజీ విద్య ఎక్కడా అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి దత్తత గ్రామాన్ని తమ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించడానికి వెళ్తే అప్రజాస్వామికంగా దౌర్జన్యం చేశారన్నారు. దళితులకు డబుల్ బెడ్‌రూంల ఇళ్లేమోకాని కేసీఆర్ మాత్రం కరీంనగర్, గజ్వేల్, హైదరాబాద్‌లో మూడు ఇళ్లు నిర్మించుకొని ప్రజలకు మొండిచేయి చూపించారని ఆరోపించారు. నిరుద్యోగులందరికి కొలువులు ఇస్తామని చెప్పి తన కుటుంబంలోని నలుగురు మంత్రి పదవులు పొందారని ఎద్దేవా చేశారు.

● డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు పోరాడతాం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి

చిగురుమామిడి: అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేంత వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని బీజేపీ జిల్లా అద్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని రామంచ నుంచి చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయం వరకు దాదాపు 12 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. రామంచకు చెందిన 200ల మంది డబుల్ బెడ్‌రూంల కోసం అర్జీలు పెట్టుకున్న దరఖాస్తులతో పాటు వినతిపత్రాన్ని తహసీల్దార్ గడ్డం సుధాకర్‌కు అందచేశారు. ఆయన మాట్లాడుతూ రామంచలోని దళిత ఉపకులమైన మాష్టి వారికి స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పిస్తామని హమీ ఇచ్చి నెలలు గడిచినా అమలు కాలేదన్నారు. గ్రామానికి మొదట్లో 40 ఇళ్లను మంజూరు చేస్తున్న ట్లు ప్రకటించి డ్రా పద్ధతి ద్వారా ఎస్సీలకు 5, ఎస్సీ లకు 5, మాష్టిన్‌లకు 13, ఎస్టీలకు 2, బీసీలకు 5, ఇతరులకు 2, ఒడ్డెరలకు 2, మరొకొన్ని ఇతరులకు కేటాయించినట్లు అనధికారికంగా ప్రకటించారే తప్ప పూర్తిస్థాయి నేటి వరకు అమలు కాకపోవడం శోచనీయమన్నారు. మాష్టిన్ కాలనీలో నివసిస్తున్న దాదాపు 150-200ల మందికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాద్యాక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొరివి వేణుగోపాల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఇనుగొండ నాగేశ్వర్‌రెడ్డి, హన్మండ్ల గణపతి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశం, జిల్లా దళిత మోర్చ అధ్యక్షుడు జేరిపోతుల శంకర్, రాష్ట్ర మహిళా మోర్చ కౌన్సిల్ సభ్యురాలు సుజాతరెడ్డి, రాష్ట్ర నాయకురాలు లక్కిరెడ్డి తిరుమల, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ బసీర్, బీజేపీ మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, దలిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మంద శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శ అచ్చర వీందర్, ఎంపీటీసీ జక్కుల-రవీందర్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ షరీఫ్, బండి యాదిరెడ్డి, కవ్వ వేణుగోపాల్‌రెడ్డి, విద్యాసాగర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు సందీప్, మత్సకార్మిక సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూన శంకరయ్య, పైస మల్లయ్య, లక్ష్మణ్, అనిల్, డైఫ్ శ్రీను, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆశలు సజీవం...

● శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న వరద ఉధృతి
● 33.763 టీఎంసీలకు చేరుకున్న నీటిమట్టం

ఆంధ్రజ్యోతి, జగిత్యాల: వర ప్రదాయినిపై ఆశలు పెరుగుతున్నాయి. మొన్నటివరకు నీరు లేక వెలవెలబోయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం మెల్లమెల్లగా పెరుగుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్‌లోకి నీరు వచ్చి చేరుతోంది. మూడు రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలతో బుధవారం ప్రాజెక్ట్‌లోకి 40 వేల క్యూసెక్కులకు పైగా నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్ట్ నీటిమట్టం 33.763 టీఎంసీలకు చేరుకుంది. బుధవారం తెల్లవారుజామున ప్రాజెక్ట్‌లోకి 40,602 క్యూసెక్కుల వరద నీరు రాగా, ఉదయం 6 గంటలకు నీటిమట్టం 32.700 టీఎంసీ (1071.80 అడుగులు)గా ఉంది. మధ్యాహ్నం 11 గంటలకు ఇన్‌ఫ్లో 32,958 క్యూసెక్కులకు తగ్గింది. ఆ


శ్రీరాంసాగర్‌లో పెరిగిన నీటిమట్టం

తర్వాత కాస్త తగ్గి 30,216 క్యూసెక్కులకు పడిపోయింది. రాత్రి 6 గంటలకు ప్రాజెక్ట్‌లోకి 29,435 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. దీంతో ప్రాజెక్ట్‌లోకి 24 గంటల్లో నాలుగు టీఎంసీల నీటిమట్టం పెరిగింది. మంగళవారం రాత్రి ప్రాజెక్ట్ నీటిమట్టం 29.934 టీఎంసీలు ఉండగా, బుధవారం రాత్రి 6 గంటల వరకు 33.763 టీఎంసీలకు చేరుకుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 90.31 టీఎంసీ(1091 అడుగులు)లు కాగా, బుధవారం రాత్రి వరకు 33.763 టీఎంసీ (1072.30 అడుగులు)గా ఉంది. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 35.465 టీఎంసీ(1073.10 అడుగులు)లుగా ఉంది. ఇప్పటివరకు ఈ సీజన్‌లో ప్రాజెక్ట్‌లోకి 28 టీఎంసీల నీరు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు.


దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఏఐటీయూసీలో చేరికలు

గోదావరిఖని: వివిధ కార్మిక సంఘాలకు చెందిన పలువురు ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది బుధవారం ఏఐటీయూసీలో చేరారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి మేరుగు రాజయ్య వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. యూనియన్‌లో చేరినవారిలో యాకయ్య, సదానందం, బాపు, కిట్టు, రమేష్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ ఉన్నారు. యూనియన్ నాయకుడు సీహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మడ్డి ఎల్లయ్య, రఘు, గండి ప్రసాద్, వెంకటస్వామి పాల్గొన్నారు.

నేడు కోల్‌కతాలో పదో వేజ్‌బోర్డ్ సమావేశం

ఆంధ్రజ్యోతిమంచిర్యాల: బొగ్గు గని కార్మికుల పదో వేతన కమిటీ (వేజ్‌బోర్డ్)సమావేశం కోల్‌కతాలో గురువారం జరగనుంది. ఇందులో ఢిల్లీలో అంగీకరించిన బేసిక్, డీఏ, వీడీఏ, అటెండెన్స్ బోనస్‌లపైన 20 శాతం వేతన పెంపు, 4 శాతం ప్రత్యేక కోల్‌పిల్లర్ అలవెన్సు కొనసాగింపుపై ఎన్‌సీడబ్ల్యుఏ (నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్) చేసుకునే అవకాశం ఉంది. అయితే ఎంఓయూ డ్రాఫ్ట్ నుంచి ఏడు రోజుల పనిదినాల ప్రతిపాదనను తొలగించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ సమావేశంలో కోల్ ఇండియా సీఎండీ సుతీర్థ భట్టాచార్య పాల్గొంటున్నారు. ఆయనకు ఇదే ఆఖరు సమావేశం అవుతుంది. గురువారం ఆయన పదవీ విరమణ గావించనున్నారు. ఆయన స్థానంలో అదనపు చార్జ్‌ను కోల్ ఇండియా డైరెక్టర్ పర్సనల్‌గా ఇటీవలనే ఎంపికైన ఆర్ఆర్ మిశ్ర కోల్ ఇండియా సీఎండీగా తీసుకోనున్నారు. సెప్టెంబర్1 నుంచి కోల్ ఇండియా సీఎండీగా తాత్కాలిక బాధ్యతలను మిశ్ర చేపడతారు.

కార్మికుల ఓట్లు 53,146

సంఘాలకు జాబితా అందజేసిన యాజమాన్యం

4వ తేదీ వరకు అభ్యంతరాల గడువు

గోదావరిఖని: సింగరేణి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రారంభమైంది. అక్టోబర్ 5న జరగనున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల షెడ్యూల్ ప్రకారం సింగరేణి యాజమాన్యం కార్మికుల సంఖ్యను సవివరంగా కార్మిక సంఘాలకు బుధవారం అందజేసింది. సెప్టెంబర్ 4వ తేదీ వరకు కార్మిక సంఘాలు ఓటరు లిస్టుపై తమ అభ్యంతరాలను తెలిపే అవకాశం ఉంది. ఆ తరువాత తుది ఓటరు లిస్టును ఎన్నికల అధికారి సీఎల్‌సీకి అప్పగిస్తారు. అయితే ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో సుమారు 600మంది కార్మికులు పదవీవిరమణ పొందే అవకాశం ఉంది. ఈ రెండు మాసాల్లో పదవీవిరమణ పొందిన కార్మికులు పోను మిగిలిన కార్మికులు అక్టోబర్ 5న జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల నాటికి సింగరేణి కార్మికుల సంఖ్య 53వేల లోపే ఉంటుంది.

సింగరేణిలో డివిజన్ల వారీగా ఉన్న కార్మికుల వివరాలు...

భూపాలపల్లిలో 6731, ఆర్‌జీ-1లో 6955, ఆర్‌జీ-2లో 4204, ఆర్‌జీ-3లో 5434 మంది కార్మిక ఓటర్లు ఉన్నారు. రామగుండం రీజియన్ మొత్తం 23,322 మంది ఓటర్లు ఉన్నారు.

అదేవిధంగా బెల్లంపల్లిలో 1722, మందమర్రిలో 6388, శ్రీరాంపూర్‌లో 11,768, ఎస్‌టీపీపీలో 76 మంది ఉన్నారు. బెల్లంపల్లి రీజియన్ మొత్తంలో 19,954 మంది ఉన్నారు.

కొత్తగూడెంలో 3685, మణుగూరులో 2865, ఇల్లందులో 1132, కార్పొరేట్‌లో 2188 మంది ఉన్నారు. కొత్తగూడెం రీజియన్ మొత్తం 9870 మంది ఓటర్లు ఉన్నారు.

ఎన్నికల సమరానికి గులాబీ దండు

- **సమన్వయ కమిటీ ఏర్పాటు**
- **మంత్రుల పర్యవేక్షణలో మంత్రాంగం**

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు ఎన్నికలలో టీబీజీకేఎస్ నాయకులకు మద్దతుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలే కాకుండా రాష్ట్ర మంత్రులనూ ప్రచారంలో దింపేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచారానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. కోల్‌బెల్ట్ ప్రాంత ఆరు జిల్లాలతో పాటు పూర్వపు జిల్లాల మంత్రులకు ఈ సమన్వయ కమిటీలో బాధ్యతలు అప్పగించారు. టీబీజీకేఎస్ యూనియన్ నుంచి 16 మంది కార్మిక నాయకులతో పాటు సింగరేణి ప్రాంతంలోని ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు ప్రధాన బాధ్యులుగా వ్యవహరిస్తారు. ఇది కాకుండా రామగుండం రీజియన్‌కు మాజీ ఎంపీ, ప్రభుత్వ సలహాదారు వివేక్‌కు బాధ్యతలు అప్పగించారు. రామగుండం ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణతో పాటు ప్రభుత్వ విప్ కొప్పుల ఈశ్వర్‌కు ఆర్‌జీ-1 బాధ్యతలు అప్పగించారు. ఆర్‌జీ-2 డివిజన్‌కు ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌ను బాధ్యుడిని చేశారు. బెల్లంపల్లి రీజియన్ (శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి ప్రాంతాలకు అక్కడి ఎమ్మెల్యేలు నల్లాల ఓదెలు, చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావుతో పాటు ఎంపీ బాల్క సుమన్ ప్రధాన బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కు కూడా బెల్లంపల్లి ఏరియాలో ప్రచార బాధ్యతల్లో ఉంటారు. భూపాలపల్లికి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎంపీ పసునూరి దయాకర్ బాధ్యులుగా వ్యవహరిస్తారు. ఖమ్మం జిల్లా కొత్తగూడెం, కొత్తగూడెం కార్పొరేట్ ప్రాంతంలో ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్, ఎంపీ శ్రీనివాస్ రెడ్డి బాధ్యులుగా ఉంటారు. ఇల్లందు, మణుగూరు డివిజన్‌లలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, ఎంపీ సీతారాం నాయక్ ఎన్నికల బాధ్యులు. బెల్లంపల్లి రీజియన్‌కు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న, రామగుండం రీజియన్‌లో మంత్రులు కేటీఆర్, ఈటెల రాజేందర్ పర్యవేక్షిస్తారు. భూపాలపల్లి ప్రాంతంలో కడియం శ్రీహరి, కొత్తగూడెం రీజియన్‌లో తుమ్మల నాగేశ్వర్‌రావు ఎన్నికల రథసారథులుగా ఉన్నారు.

జాతీయ సంఘాలకు జీవన్మరణ సమస్య

- **ఈసారి 'గుర్తింపు'లోకి రాకుంటే మనుగడకే ముప్పు**
- **పొత్తులపై కుదరని సయోధ్య**

గోదావరిఖని: సింగరేణిలో అక్టోబర్ 5న జరగనున్న ఎన్నికలు జాతీయ కార్మిక సంఘాలకు జీవన్మరణ సమస్యగా మారాయి. ఇంతవరకు జరిగిన ఎన్నికల్లో జాతీయ సంఘాలైన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లు ప్రాతినిధ్య, గుర్తింపు కార్మిక సంఘాలుగా గెలుపొందాయి. ఈసారి ఎన్నికల్లో జాతీయ కార్మిక సంఘాలు గుర్తింపులోకి రానిపక్షంలో మనుగడ ప్రశ్నార్థంగా మారే అవకాశం ఉన్నది. ఈ విషయం ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్‌లను కలవరపరుస్తున్నది. డిపెండెంట్ ఉద్యోగాల నియామకాలు నిలిచిపోవడంతో టీబీజీకేఎస్‌కు సింగరేణి వ్యాప్తంగా కార్మికుల్లో వచ్చిన వ్యతిరేకత జాతీయ కార్మిక సంఘాలకు గుర్తింపుపై ఆశలను పెంచింది. అయితే ప్రభుత్వ, ప్రజా ప్రతినిధుల బలంతో పాటు టీబీజీకేఎస్‌కు ఉన్న నాయకత్వ బలాన్ని జాతీయ సంఘాలు తక్కువ అంచనా వేయడం లేదు.

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మధ్య పొత్తుకు సంబంధించిన ప్రాథమికమైన అవగాహన ఇప్పటికే కుదిరింది. ఇప్పటికే జాతీయ స్థాయిలో గురుదాస్ గుప్తా, సంజీవరెడ్డి లాంటి నాయకులు సింగరేణి ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలనే నిర్ణయాన్ని ప్రకటించారు. అయితే విధివిధానాలను ఏర్పరుచుకునే అంశమే అనేక సాంకేతిక ఇబ్బందులను కలిగిస్తున్నది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి పది రోజులు గడుస్తున్నా జాతీయ సంఘాల మధ్య పొత్తు విషయంలో ఎలాంటి పురోగతి లేదు. ఒక ఓటు రెండు గుర్తింపుల విధానం సంఘాల మధ్య పొత్తులకు అడ్డు పడుతున్నది. గతంలో ఐఎఫ్‌టీయూ రిజిస్ట్రేషన్ (బ్యానర్)పై ఏఐఎఫ్‌టీయూ కలిసి పనిచేసినప్పుడు ఏఐటీయూసీకి నష్టం జరిగింది. ప్రాతినిధ్యం పొందిన రెండు చోట్ల అధికారం పంచుకోవడంలో వైరుధ్యం పెరిగి విప్లవ కార్మిక సంఘాల మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న స్నేహ బంధాన్ని విచ్ఛిన్నం చేసింది. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ నిబంధనల ప్రకారం పొత్తుపెట్టుకున్న సంఘాలు ఏదో ఒక సంఘం రిజిస్ట్రేషన్‌పైనే పోటీ చేయాల్సి ఉంటుంది. ఆ సంఘానికి ఉన్న గుర్తును మాత్రమే ప్రచారం చేస్తారు. గుర్తు పెట్టుకున్న మరో సంఘానికి సంబంధించిన వ్యవహారాలేవీ ఎన్నికల్లో కనిపించవు. ఎన్నికల తరువాత పొత్తు సంఘాల మధ్య అధికార వికేంద్రీకరణ సహేతుకంగా జరుగకుంటే ఎన్నికల్లో బ్యానర్ లేకుండా ఉన్న సంఘాలకు నష్టం వాటిల్లుతుంది. ఈ పరిణామమే సంఘాల మధ్య పొత్తు కుదరకుండా చేస్తోంది.

గుర్తింపు కార్మిక సంఘానికి ఇప్పుడున్న కార్మికుల దామాషా పద్ధతిలో చెక్ ఆఫ్ సిస్టం ద్వారా రూ.6లక్షల నుంచి రూ.8 లక్షలు నెలకు సరాసరి వైట్ మనీ సింగరేణి యాజమాన్యమే ఆ సంఘానికి చెల్లిస్తుంది. మొత్తం గుర్తింపు కాలంలో దాదాపు రూ.4 కోట్లు ఆ సంఘానికి ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయి. ఈ ప్రయోజనం ఆ సంఘం మనుగడకు, అభివృద్ధికి దోహద పడుతుంది. ఇది లేని పక్షంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఐదేళ్లపాటు సంఘాన్ని సమర్థవంతంగా నడపడం కష్టతరం.

జాతీయ కార్మిక సంఘాల పోరాట నేపథ్యాలు, కార్మికుల హక్కుల సాధన, చరిత్ర తెలిసిన కార్మిక వర్గం అంతా పాతతరం కార్మికులే. ఇప్పటికే సింగరేణిలో పాతతరం కార్మికులు 50 శాతానికిపైగా తగ్గిపోయారు. కొత్తగా సింగరేణిలో చేరుతున్న కార్మికులకు జాతీయ కార్మిక సంఘాల చరిత్ర, పోరాటాలు తెలియనే తెలియవు. ఈసారి గుర్తింపులోకి రాకపోతే మరో ఐదేళ్లలో సింగరేణిలో కనీసం 10వేల నుంచి 15 వేలమంది పాతతరం కార్మికులు పదవీవిరమణ పొందుతారు. వీరుపోతే జాతీయ కార్మిక సంఘాల ఓటు బ్యాంకు తగ్గిపోతుంది.

● నాయకత్వ కొరత

ఇప్పుడు జాతీయ సంఘాలు గుర్తింపులోకి రాకపోతే ఐదేళ్లపాటు సంఘాన్ని నడిపించి ఆ తరువాత సింగరేణిలో ఆ సంఘాన్ని గుర్తింపులోకి తీసుకురాగల సమర్థవంతమైన, ఏకీకృతమైన నాయకత్వం జాతీయ సంఘాలకు లేదనే చెప్పాలి. ఏఐటీయూసీలో గట్టయ్య, సీతారామయ్య మినహా సింగరేణి స్థాయిలో కనిపించే నాయకుడు లేడు. సుదీర్ఘ కార్మిక పోరాటాల అనుభవం కలిగిన గట్టయ్య ఇప్పటికే వయోపరిమితితో ఉన్నారు. మరో ఐదేళ్ల వరకు ఆయన క్రియాశీలంగా పని చేసే పరిస్థితులు ఉండకపోవచ్చు. ఏఐటీయూసీలో కూడా అంతర్గతంగా కొంత వైరుధ్యాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది. ఇక హెచ్‌ఎంఎస్‌లో రియాజ్ అహ్మద్ మినహా ఆ స్థాయి నాయకుడు లేడు. ఐఎన్‌టీయూసీకి నాయకత్వ కొరత ఉంది. ఇప్పటికే రెండు వర్గాలుగా చీలిన ఐఎన్‌టీయూసీ జనక్ ప్రసాద్, నర్సింహారెడ్డి మినహా మరో నాయకుడు స్క్రీన్ మీద లేడు.

● హెచ్‌ఎంఎస్‌తో మంతనాలు

ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ ఎన్నికల పొత్తు అనధికారికంగా జరిగిపోయింది. ఈ రెండు సంఘాలతో పాటు మరో జాతీయ కార్మిక సంఘం హెచ్‌ఎంఎస్ కూడా జత కడితే గుర్తింపు ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధించవచ్చుననే అంచనాలు ఉన్నాయి. హెచ్‌ఎంఎస్ వేరుగా పోటీ చేస్తే త్రిముఖ పోటీలో టీబీజీకేఎస్‌కు ప్రయోజనం జరిగే అవకాశాలున్నట్టు సంఘాలు భావిస్తున్నాయి. హెచ్‌ఎంఎస్‌తో కలిసి పని చేస్తే బాగుంటుందనే చర్చ జాతీయ కార్మిక సంఘాల్లో నడుస్తోంది. ఈ నేపథ్యంలో పొత్తు విషయంలో హెచ్‌ఎంఎస్‌తో కూడా ఏదో ఒక స్థాయిలో సంప్రదింపులు జరిగే వాతావరణం సింగరేణిలో కనిపిస్తున్నది.

'ఏడు రోజుల పని విధానానికి ఒప్పుకోం'



మాట్లాడుతున్న టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్: ఏడు రోజుల పనివిధానానికి ఒప్పుకోమని టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు నెలకు 18మస్టర్లు ఉంటేనే మూడు నెలల బోనస్ చెల్లించడానికి జాతీయ సంఘాలు ఒప్పందం చేస్తున్నాయని ఆయన అన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గని గేట్ మీటింగ్‌లో ప్రసంగించారు. అలవెన్సులపై పెరుగుదల లేకుండా పెన్షన్ మూల వేతనం పేరుతో నెలకు 3వేల రికవరీ చేయడానికి ఒప్పందం చేశాయని ఆరోపించారు. ఏడు రోజుల పని విధానం, 16రోజుల మస్టర్లు ఉంటేనే భూగర్భ అలవెన్సు చెల్లింపు, ఐదు సంవత్సరాల వరకు పెరుగుదల లేని స్పెషల్ అలవెన్సులు అమలుకు ఒప్పందం చేసుకుని జాతీయ సంఘాలు కార్మికులను మోసగించాయని పేర్కొన్నారు. 30నెలల సగటు వేతనం లెక్కతో పెన్షన్ కోత, లీవులు, ఎల్‌టీసీ, వృత్తి సంక్షేమాలపై అలవెన్సులు ఊసెత్తకుండా జాతీయ సంఘాలు వేతన పెరుగుదల లేని ఒప్పందం చేశాయన్నారు. సింగరేణిలో కార్మికుల న్యాయమైన సమస్యలు, హక్కులు టీబీజీకేఎస్‌తోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఎన్నికల కమిటీ సభ్యులు అశోక్, వీరభద్రయ్య, చంద్రయ్య, రాఘవరెడ్డి, నెల్కి మల్లేష్, గంగయ్య పాల్గొన్నారు.

'జేబీసీసీఐ ఒప్పందాలను అమలు చేయిస్తాం'

యైటింక్లయిన్‌కాలనీ: జేబీసీసీఐలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో ఖచ్చితంగా అమలు చేస్తామని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాజారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేజ్‌బోర్డు సభ్యత్వం ఉండి సింగరేణి లో గుర్తింపు సంఘాలుగా గెలుపొందిన సంఘాలు, టీబీజీకేఎస్‌ల ద్వంద్వవైఖరి కారణంగా ఒప్పందాలు అమలుకు నోచుకోలేదన్నారు. ఈవిలేకరుల సమావేశంలో హన్మంతు, కొండయ్య, విజయ్‌కుమార్‌రెడ్డి, బుర్ర తిరుపతి, సుధాకర్ అహ్మద్‌పాషా, ప్రభాకర్ పాల్గొన్నారు.

'మెరుగైన వేజ్‌బోర్డ్ సాధనకు కృషి'

శ్రీరాంపూర్: మెరుగైన వేజ్‌బోర్డుకు ఏఐటీయూసీ కృషి చేస్తుందని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కె-6గని గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ, బొగ్గు యాజమాన్యాల నిరంకుశ విధానాల వల్ల వేజ్‌బోర్డు ఆలస్యమైందన్నారు. 7రోజుల పని విధానం, మూడు నెలల బోనస్ మస్టర్లతో ముడిపెట్టడం వల్ల సమావేశం వాయిదా పడిందన్నారు. 31న జరిగే చర్చల్లో మూడు నెలల బోనస్ మస్టర్లతో సంబంధం లేకుండా వేజ్‌బోర్డు సాధిస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె కిషన్‌రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, పిట్ కార్యదర్శి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'టీబీజీకేఎస్‌కు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి'

మందమర్రి: టీబీజీకేఎస్ కార్మికులను అన్ని విధాలుగా మోసం చేసిందని ఆ సంఘానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బి.సుదర్శన్‌లు విమర్శించారు. బుధవారం ఏరియాలోని కేకే1గనిపై కార్మికులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం ప్రాణాలు త్యాగం చేసిన నాయకుల చరిత్రతమ యూనియన్‌దే అన్నారు. తమను గెలిపిస్తే మొదటి సంతకం వీఆర్‌ఎస్‌పైనే అని చెప్పి ఐదు సంవత్సరాల పాటు ఆ హక్కును సాధించారా అని ధ్వజమెత్తారు. గత కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంలో కార్మికులకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి గెలిచిన టీబీజీకేఎస్ నాయకులు కార్మికుల చందాల కోసం గొడవకు దిగారే తప్ప ఏ ఒక్క కార్మిక సమస్యను పరిష్కరించలేదన్నారు. సింగరేణిలో జాతీయ సంఘాలు వీఆర్‌ఎస్ కోసం సమ్మె చేస్తే యాజమాన్యానికి తొత్తుగా మారి సమ్మె విచ్ఛిన్నానికి కుట్రలు చేసింది గుర్తింపు సంఘం నాయకులే అన్నారు. ఈ సందర్భంగా టీబీజీకేఎస్‌కు చెందినటువంటి పలువురు కార్యకర్తలు యూనియన్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, నాయకులు సాంబయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.



ఏఐటీయూసీలో చేరుతున్న నాయకులు


గోదావరిఖనిలో నీలి వర్ణంలో గణపతి


ఎల్‌బీనగర్‌లో శ్వేతవర్ణంలో కొలువు దీరిన బొజ్జగణపతి


లక్ష్మీనగర్‌లో కొలువైన గణపయ్య


'ఖని' లక్ష్మీనగర్ బోళ్ల బజార్‌లో కొలువుదీరిన మహాగణపతి


పెద్దపల్లి ఛత్రపతి యువసే ఆధ్వర్యంలో ..


అడ్డగుంటపల్లిలో పాలరాతి వర్ణంలో వినాయకుడు

మహాగణపతిం భజే...

● కొలువుదీరిన గణనాథులు


గోదావరిఖని ద్వారకానగర్‌లో నెమలిపై గణేష్


మంథనిలో బాహుబలి గణపతి


పెద్దపల్లి సుభాష్‌నగర్‌లో సింహంపై మట్టి వినాయకుడు


పెద్దపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కలషాలపైన వినాయకుడు


మంథని పెంజేరు కట్టలో సిద్ధి-బుద్ధి సమేత గణపతి


మంథనిలో బ్రిడ్జి రోడ్‌లోని వెదురు గణపతి



పెద్దపల్లిలో వినూత్న ఆకారంలో

గణపతి నవరాత్రోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. అందంగా అలంకరించిన మండపాల్లో వివిధ రూపాల్లో ఉన్న భారీ వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన మట్టి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మంటపాల వద్ద భక్తులతో సందడి నెలకొంది. పెద్దపల్లి, గోదావరిఖని, మంథని పట్టణాల్లో కొలువుదీరిన గణనాథుల దృశ్యమాలిక...


పెద్దపల్లి శివాలయంలో కొలువైన గణనాథుడు


జ్యోతినగర్‌లో మట్టి విఘ్నేశ్వరుడు


పెద్దపల్లి సాగర్‌రోడ్‌లో మర్వాడీ సేవా సమితి ఆధ్వర్యంలో


పెద్దపల్లి బృందావన్‌కాలనీలో డబ్బులు, చెరుకు గడలతో


ప్రగతినగర్ ఆధ్వర్యంలో


కళ్యాణ్‌నగర్‌లో మట్టి గణపతి



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేల పైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతరమంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli


జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన YOUTHFUL ENTERTAINER

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15

సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30

వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45

ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00, 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 7.30PM

PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00

PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10

PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00

PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00

INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00

INOX 10.05,1.45,3.35,6.10,9.50

AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55

SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50

Cinépolis 10.30,1.30,4.30,7.20,10.30

Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10

Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10

TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45

Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35

దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00

ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30

మూసాపేట్ - 11.30,2.30,6.30,9.30

ASIAN 9.50,1.15,4.05,7.15,10.45

ASIAN 10.00,1.25,4.10,7.00,10.30

ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35

ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15

MULTIPLEX ఎల్.బి.నగర్ - 10.30,1.15,4.30,7.15,10.45

ASIAN SHAH చింతల్ - 10.45,5.45,9.30

ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30

GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45

ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్

ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00

శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,10.00

సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00

స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15

BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45

విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00

గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00

ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30

శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30

శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00

INDIRA **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

MUKTA **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00

రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00

కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి: **ఆరాధన** - తార్నాక, **SVసినీప్లెక్స్** - పటాన్‌చెరు

శనివారం నుండి: **శారద** 70 ఎంఎం ఎ/సి - కాప్రా

